ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, జనవరి 4, 2026 | సంపుటి - 22 | సంచిక 103 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటన

- కొండగట్టులో వాయుపుత్ర సదన్ ధర్మశాల నిర్మాణానికి ఏపీ డిప్యుటీ సిఎం శంకుస్థాపన
- 35.19 కోట్లతో దీక్ష విరమణ మండపం,
- 96 గదుల వసతి సముదాయానికి టీటీడీ నిధులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన పవన్

9

**జగిత్యాల ప్రతినిధి, (నినాదం):**

జగిత్యాల జిల్లాలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఏపీ డిప్యుటీ సిఎం పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. వీరితో పాటు టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్ నాయుడు, టి టి డి సభ్యులు పాల్గొన్నారు.

పులుల సంరక్షణకు

## చర్యలు తీసుకోవాలి

- వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు
- అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు



6

## బంగ్లాలో ఆగని దాడులు

- వరుస దాడుల్లో హిందువుల హతం
- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి
- స్థానిక మీడియాలో కథనాలు

## ప్రాణాలు పోతేనే విచారణ?

- కెఎల్ఆర్ బస్సు ఘటనపై ఎంక్వైరీ జరిగేనా?
- పరీక్షల వేళ విద్యార్థుల్లో ప్రాణభయంతో వణుకు
- ఫిట్నెస్ కాగితాలకేనా.. ఫిజికల్ గా ఉందా.. లేదా..!
- ఘటన జరిగినప్పుడే హడావిడి..
- మిగతా సమయాల్లో మామూలేనా!



రవాణా అధికారులతో ఎస్పీ సమావేశం..



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి3(నినాదం):**

పాల్వంచ కెఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు ప్రమాదం యావత్ రాష్ట్ర ప్రజలను ఉలిక్కిపాటుకు గురిచేసింది. శుక్రవారం ఉదయం మొండికుంట సమీపం లోని భద్రాచలం క్రాస్ రోడ్డు అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన వార్త దావానంలా వ్యాపించ డంతో ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. కల్వర్టు పై నుండి వాగు ఒడ్డున బస్సు బోల్తా పడ్డదంతో విద్యార్థుల హాహాకా రాలు.. ఆర్తనాదాలు.. రక్తపుదారలతో నిర్మల ప్రదేశం కాస్తా బీతావహంగా మారింది. పరీక్ష రాయాల్సిన విద్యార్థులు ప్రాణభయంతో వణికి పోయారు. బస్సులో కెపాసిటీకి మించి ఎక్కించ డంతో పాటుగా వీల్ అలైన్ మెంట్ సరిగా లేక స్టీరింగ్ పట్టేయడంతో ఈ ప్రమాదం జరగిందని కొందరు విద్యార్థులు చెబుతున్నారు.
ఈ ఘోర ప్రమాదం ఎలా జరిగింది ..?
కాగితాల్లో ఉన్న ఫిట్నెస్ ఫిజికల్ గా ఉందా లేదా అన్నది అధికారులు నిగ్గుతేలుస్తారా..!?
లేక నీరుగారుస్తారా..!?
అన్నది ఇప్పుడు చర్చ జరుగుతోంది.

▸▸తరువాయి2లో..



ఇందిరమ్మ ఇండ్లు

## నిరంతర ప్రక్రియగా

**హైదరాబాద్, జనవరి3(నినాదం):**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత ఇండ్లు మంజూరు చేశామని, మరో మూడు విడతలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వంలాగ ఎన్నికలప్పుడే ఇండ్ల గురించి హామీలు ఇవ్వకుండా తాము చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపడు తున్నామని అన్నారు.

▸▸తరువాయి2లో..

- గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు గుర్తిస్తే ఇండ్ల కోసం ఇస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల

# నిబంధన ఎత్తివేత

- సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ
- బిల్లు ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,జనవరి3(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడా నికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమ యంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతిం చారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింప జేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీ యాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపో యినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లే షకులు భావిస్తున్నారు.

## ప్రభుత్వం రూ.750 ఇస్తే.. అధికారులకు రూ.150 లంచం

- 32వేల టన్నుల జామాయిల్ కటింగ్ కు టన్నుకు రూ.90 కుదిరిన ఒప్పందం
- 3,900 టన్నులకు రూ.3.51 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసిబి రైడ్
- రెడ్ హ్యాండెడ్ గా దొరికిన టిఎఫ్డిసి అధికారులు
- కొత్తగూడెంలో అవినీతి పడగ





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి03(నినాదం)**

ప్రభుత్వ డబ్బును దోచుకోవాలన్న దాహంతో అటవీ శాఖ అధికారులు తెగబడ్డారు. జామయిల్ కటింగ్ బిల్లులు చేయాలంటే లంచం చెల్లించాల్సిందే అన్న నిబంధనను అమలు చేస్తూ, టన్నుకు లెక్కలేసి టిఎఫ్డిసి అధికారుల లంచాల నాటకం చివరకు బట్ట బయలైంది. రూ.3 లక్షల 51 వేల లంచం చేతుల్లోకి తీసుకున్న క్షణంలోనే ఏసీబీ

▸▸తరువాయి2లో.



బీఆర్ఎస్ హయాంలో ఏపీ

## కృష్ణాజలాల జల దోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జనవరి3(నినాదం):**

బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిం దని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరు కున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమం గా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్త రించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపో తలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు.

▸▸ 2లో..

## సిఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

### హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య



5

**అమరావతి, నినాదం:**

పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శ నంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు.

మావోయిస్ట్ అగ్రనేత

## బర్సే సుక్కా లొంగుబాటు

ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు

డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు

2



## పెట్టుబడుల ఊపు


### కొత్త సంవత్సరానికి బలం

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు
- సుస్పష్టంముఖ్యమంత్రి చంద్రబాబు

5

**అమరావతి, నినాదం:**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్ట మని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

ఎదురు కాల్పుల్లో 14మంది నక్సల్స్ హతం

**రాయపూర్, నినాదం:**

2

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకు న్నాయి. ఈ ఘటనలో 14 మంది మావో యిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.





## ప్రాణాలు పోతేనే విచారణ?

స్కూల్ బస్సులు కానీ, కాలేజీ బస్సులు కానీ ప్రమాదాలు జరిగితేనే పేపర్లు పరిశీలిస్తున్నారు తప్ప ప్రమాదాలు జరగక ముందే బస్సు ఫిజికల్ ఫిట్నెస్ చెక్ చేయడంలో ఆర్టీఏ అధికారులు "మామూలు" గా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రోడ్డు భద్రతా మాసోత్సవాల పేరుతో తూతూ మంత్రంగా కార్యక్రమాలు చేపట్టడమే కానీ ఆచరణలో మాత్రం అలసత్వం కనిపిస్తోందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడే హడావుడి చేసి మిగతా సమయాల్లో కెపాసిటి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నా, కండిషన్ సక్రమంగా లేకున్నా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రాణాలు పోతే తప్ప అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్న వాదనలు ఉన్నాయి. ఇటీవల ఇల్లందు సింగరేణికి చెందిన రెండు అద్దె బస్సులకు దాదాపు రెండేళ్లుగా ఫిట్నెస్, పర్మీషన్ లేకుండా నడుపుతుండగా, ఆలస్యంగా తేరుకున్న అధికారులు వాటిని సీజ్ చేసి రూ.12లక్షల ఫైన్ విధించారన్న వార్తలు గతంలో వినవచ్చాయి. దీన్ని బట్టి అధికారుల పనితీరు ఎలా ఉందో అద్దం పడుతోంది. ఇలా రోడ్ల మీద తిరిగే స్కూల్, కాలేజీ బస్సుల చెకింగ్ విషయంలో మామూళ్ల మత్తులో ఆర్టీఏ అధికారులు మమ అనిపిస్తున్నారని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు.

**ఆర్టీఏ అధికారులకు ఎస్పీ అలెర్ట్..**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖాధికారులతో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. కెఎల్ఆర్ కాలేజీ బస్సు ప్రమాదం నేపథ్యంలో ఈ మీటింగ్ ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా రవాణా శాఖ అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. స్కూళ్లు, కాలేజీలకు విద్యార్థులను తరలించడానికి ఉపయోగించే బస్సులు, వాహనాల విషయంలో ఖచ్చితమైన నియమ, నిబంధనలను పాటించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేట్ బస్సుల ఫిట్నెస్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సీహెచ్.శ్రీనివాస్, డీసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్, మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్స్ వి.వెంకటరమణ, డి.మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ ఫారుక్,రాజశేఖర్ రెడ్డి, అశోక్, రాకేష్, శ్వేత, మానస తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రూ.750 ఇస్తే.. అధికారులకు రూ.150 లంచం !

అధికారులు మెరుపు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో కొత్తగూడెం జిల్లాలో అవినీతి బాగోతం బట్టబయలైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అవినీతి అధికారులపై ఏసీబీ మరోసారి కొరడా ఝుళిపించింది. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎఫ్డిసి) పరిధిలో పనిచేస్తున్న ప్లాంటేషన్ మేనేజర్‌తో పాటు డివిజనల్ మేనేజర్‌ను ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటూ ఉండగానే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.టిఎఫ్డిసి ప్లాంటేషన్ మేనేజర్ (ఫారెస్ట్ రేంజ్ అధికారి) తాడి రాజేందర్, ఆయన పై అధికారి డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి కాంట్రాక్టర్ వద్ద నుండి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు భారీ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ విచారణలో వెల్లడైంది.ప్రభుత్వం జామయిల్ కటింగ్‌కు టన్నుకు రూ.750 చెల్లిస్తుండగా, అధికారులు టన్నుకు రూ.150 లంచంగా డిమాండ్ చేశారు. చివరకు టన్నుకు రూ.90 చొప్పున బేరం కుదిరినట్లు సమాచారం. మొత్తం 32 వేల టన్నుల కటింగ్‌కు గాను లంచం డిమాండ్ చేయగా, మొదటి యూనిట్‌లో 3,900 టన్నుల కటింగ్ బిల్లులు ప్రాసెస్ చేయడానికి రూ.3 లక్షల 51 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కొత్తగూడెం జిల్లాలో అటవీ శాఖలో జరుగుతున్న అవినీతిపై తీవ్ర చర్చకు దారితీసింది. ప్రజా ధనాన్ని దోచుకునే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

**అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు**
**అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**

హైదరాబాద్, :
పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియగా

**మొదటిపేజీ తరువాయి**

పేదవాని ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి సంవత్సరం మార్చి– ఏప్రిల్ నెలల కాలంలో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. శనివారం శాసనసభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లలో సుమారు 3లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, సుమారు 52వేల ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా తొలివిడత మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌళిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, డిప్యూటీ సిఎం భట్టిగారి సూచనల మేరకు744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు.

కొన్ని 2 బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు.

2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు



ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు

2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చుకాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గృహనిర్మాణానికి స్థలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్–1, ఎల్–2, ఎల్–3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిద్దంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు.

కొన్ని ప్రాంతాల్లో 400–600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్వార ికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

'పోతిరెడ్డిపాడు లో 11 వేల క్యూసెక్కులను 42 వేల క్యూసెక్కులుకు, మళ్లీ వీటిని 92 వేల క్యూసెక్కులాగా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పక్క రాష్ట్ర నీళ్లను దోచుకున్నది. పది సంవత్సరాలు పరిపాలించిన ముఖ్యమంత్రి పూర్తిగా తెలుసు. మచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పర్మిషన్ లేనిది కూడా కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది. విభజన నాటికి తెలంగాణలో సుమారు 30 ప్రాజెక్టులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జీవోలు ఇచ్చారు. ఇంకా అవి నిర్మాణాలను జరుగుతున్నాయి, వాటి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రెండవ సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ మార్చి జాతీయ పార్టీ అని పెట్టి వివిధ రాష్ట్రాల్లో మీటింగులు పెట్టారు. దేశంలో లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతుందని వాటిని ఒడిసిపట్టితే దేశానికి మంచి జరుగుతుందనని గొప్పగొప్ప మాటలు చెప్పారు. కానీ ఇల్లు సక్కపెట్టలేనోడు కృష్ణానది బేసిక్ సంబంధించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన జీవోలు సద్వినియోగం చేసుకొని పెద్దమనిషి కేసీఆర్ ఇప్పుడు వాటి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జూరాల ప్రాజెక్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 70 టీఎంసీలకు జీవో ఇచ్చింది నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సుమారు పది టీఎంసీల కు జీవో ఇచ్చింది. అదేవిధంగా ఎస్ ఎల్ బి సి టన్నల్ కూడా 30 టీఎంసీలకు జీవో ఇచ్చింది జూరాల కంటే శ్రీశైలం సుమారు 100 మీటర్ల దిగున ఉన్నప్పటికీ దాని తేడా గమనించకుండా దిగు ప్రాంతంలో మీరు ప్రాజెక్టు కట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈ జూరాల కింద ఇచ్చిన 70 టీఎంసీలకి క్లియర్ ఎల్లోకేషన్ ఉంది. హైట్ వేరియేషన్ కలిసి వచ్చేది, 22 రోజులు 37 లిఫ్టుల ఖర్చు కలిసి వచ్చేది, ప్రతి సంవత్సరం కరెంటుకి అయ్యే ఖర్చు కలిసి వచ్చేది ఆయకట్టు కలిసి వచ్చేది. స్వార్థం, స్వలాభం , సొంత ఆస్తులను పెంచుకోవడానికి జూరాల నుంచి నీళ్లు తీసుకోకుండా శ్రీశైలం నుచి తీసుకున్నారు. ఫలితంగా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తీరని అన్యాయం చేశారు, ఎస్ ఎల్ బి సి టన్నెల్ పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం చేశారు వారు చేయలేనిది మేము చచూపిస్తున్నామని బాధ, దురద ఆ పార్టీ నాయకులకు ఎక్కువైంది.' అని మంత్రి పొంగులేటి వాఖ్యానించారు.

# బీఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపి

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024–25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత – చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు – రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.





## ఆనాడు విపక్షంలో అన్న దేమిా ..

**ఇప్పుడు చేస్తున్నదేమిటి**
**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా**
**నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు**

హైదరాబాద్, :
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30–03–2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో–విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్ధనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని**
**దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్**


హైదరాబాద్ :
హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడతామని తెలిపారు.అసెంబ్లీలో కూడా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడడం ప్రతిపక్ష పార్టీ పని అని.. కానీ ప్రతిపక్ష పార్టీని స్పీకర్ నిలువరిస్తున్నారని అన్నారు. గంటన్నర పాటు రేవంత్ రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్న స్పీకర్ అడ్డు చెప్పలేదని మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతనలేదని విమర్శించారు. అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెబుతూనే? అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.



# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

**హైదరాబాద్,జనవరి3(నినాదం):**

మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. క్మ్మొఒఖీ 8, నాలుగు బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.



# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

**ధర్మపురికి మాస్టర్ ప్లాన్**

**2027 గోదావరి పుష్కరాలకు ప్రణాళికలు రూపొందించాలి**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రతినిధిజనవరి3 (నినాదం) :** నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన జగిత్యాల జిల్లాలోని ధర్మపురిలో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా తరహాలో నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవ ృద్ధులు, వికలాంగులు, మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల ప్రణాళికపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లా అధికారులతో ప్రాథమికంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలు జరుగుతాయని మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమయం ఉన్నందున ధర్మపురి పట్టణాన్ని అభివ ృద్ధి చేసి మరింత ఆధ్యాత్మికత పెల్లుబికేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసి తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన



ఆలయాల అభివ ృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని కోరారు. రోజుకు లక్షల్లో వచ్చే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా లింకు రోడ్లతో పాటు మౌలిక వసతులు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో గోదావరి నది ప్రారంభం మొదలు తీరం వెంట ఉన్న గ్రామాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని ఆయా గోదావరి తీర ప్రాంతాలను అభివ ృద్ధి చేయాలని చెప్పారు. 2015 పుష్కరాలకు 1.50 కోట్ల భక్తులు రాగ ఈసారి 4.50 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా ఉందని ఎంతమంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. రోడ్లు, సానిటేషన్ మరియు పైప్ లైన్లు ఈ అంశాల వారిగా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. గోదావరి నది వెంట ఉన్న పురాతన ఆలయాలను గుర్తించి మరమ్మత్తులు, కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందించాలని కోరారు. జిల్లా మంత్రిగా ఎల్లవేళలా ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. మొదటి సమావేశంలో సమీక్షించిన అంశాలను ఆయా శాఖ అధికారులు అనుసరించి మరో సమీక్ష వరకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలు తాకట్టు పెట్టిన కెసిఆర్

**మిగులు జలాలపై కెసిఆర్ హామీతోనే బనకచర్ల**

**జలశక్తి శాఖ సమావేశంలోనే కెసిఆర్ సలహా**

**అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనూ కృష్ణా జలాలపై రాజీ**

**అసెంబ్లీలో బండారం బయటపడుతుందనే ముఖం చాటేసిన నేతలు**

**'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో సిఎం రేవంత్**

**పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు కోరుతూ అసెంబ్లీ తీర్మానం**

**హైదరాబాద్, జనవరి3 (నినాదం) :** తెలంగాణ నీటి హక్కులను తాకట్టు పెట్టిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గోదావరి - బనకచర్లపై 2016లో కేసీఆర్ హయాంలోనే పునాది పడిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కృష్ణా జలాల అంశంపై శనివారం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ.. "గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలిసిపోతున్నాయని.. వాటిని వాడుకోవాలని 2015లో జరిగిన కేంద్ర జలశక్తి సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ సలహా ఇచ్చారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే ఏపీ సీఎం చంద్రబాబు బనచర్ల ప్రాజెక్ట్ ఆలోచన చేశారు. కేసీఆర్ హయాంలోనే 2016లో బనకచర్ల ప్రాజెక్టుకు పునాది పడిందని కీలక వ్యాఖ్యలు చేశారు. జల్ శక్తి శాఖ నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి కేసీఆర్ రెండుసార్లు వెళ్లారు.. కృష్ణా జలాల్లో ఏపీకీ 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చాలని ఆయన ఒప్పుకున్నారని తెలిపారు. కృష్ణా ట్రిబ్యునల్ తుది తీర్పు వచ్చేవరకు ఈ ఒప్పందానికి కట్టుబడి ఉంటామని సంతకం పెట్టి కృష్ణా జలాల్లో తెలంగాణకు కేసీఆర్ మరణ శాసనం రాశారని విమర్శించారు.

కృష్ణా జలాల్లో వాటా పెంపు కోసం 2020లో మరోసారి అవకాశం వస్తే కూడా కేసీఆర్ ఉపయోగించుకో లేదన్నారు.



అసలు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్‌కు సంబంధమే లేదని.. ఈ ప్రాజెక్ట్ కోసం మాజీ ఎంపీ విఠల్ రావు మొదటిసారి కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం పార్టీలకతీతంగా అనాడు మహబూబ్ నగర్ జిల్లా నేతలు సంతకాలు చేశారన్నారు. 2013లోనే పాలమూరు ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ జీవో ఇచ్చిందని.. విఠల్ రావు లేఖతోనే పాలమూరు ప్రాజెక్టుకు పునాది పడిందని చెప్పారు. ప్రాజెక్ట్ అడిగింది కాంగ్రెస్.. సాధించింది కాంగ్రెస్సేనని.. ఇందులో బీఆర్ఎస్ పాత్ర ఏమీలేదని పేర్కొన్నారు. నీళ్లను ఏపీకి తాకట్టు పెట్టి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. నిజాలన్నీ బయటకు వచ్చే సరికి బహిరంగ సభల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని.. బండారం బయటపడుతుందని అబద్ధాల ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 'గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయి.. వాడుకోవాలని జలశక్తిశాఖ భేటీలో కేసీఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ఆలోచన చేశారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశానికి రెండు సార్లు కేసీఆర్ వెళ్లారు. కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారు. కృష్ణా ట్రిబ్యునల్ తుదితీర్పు వచ్చే వరకు దీనికే కట్టుబడి ఉంటామని సంతకం పెట్టారు. వాటా పెంపు కోసం 2020లో మరోసారి అవకాశం వస్తే కూడా కేసీఆర్ ఉపయోగించుకోలేదు. నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతే పార్టీ అని నాడు బయటకొచ్చా. సీఎం కుర్చీలో ఉండి తెలంగాణకు అన్యాయం జరిగేలా ప్రవర్తించను. మేం అధికారంలోకి వచ్చాక రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర నాది. దానిని ఆపితేనే చర్చలకు వస్తామని కండిషన్ పెట్టాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిందో లేదో.. నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చు. చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను' అని తెలంగాణ సీఎం రేవంత్ అన్నారు.

జలాలపై గందరగోళం వద్దు నదీ జలాల అంశంపై కేసీఆర్ ఇటీవల ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఇలాంటి కీలకమైన విషయాలను పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని, అందుకే వాస్తవాలను చర్చించడానికి అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాలపై వేర్వేరుగా చర్చించి, ఒక స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృష్ణా జలాలపై వాస్తవాలను సభ ముందు ఉంచారని రేవంత్ రెడ్డి వివరించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ఆ తర్వాత జరిగిన బీఆర్ఎస్ పాలనలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు నీటి కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా ఈ అన్యాయాన్ని సరిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ గారు ఇప్పటికైనా సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం కీలక తీర్మానాలు చేసింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేంద్రం అన్ని అనుమతులు ఇవ్వాలని తీర్మానం చేసింది. అలాగే గోదావరి జలాల తరలింపునకు ఏపీకి కేంద్రం ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని తీర్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కృష్ణా జలాల అంశంపై సుదీర్ఘంగా చర్చించి గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని కుణ్ణంగా వివరించారు. అనంతరం 5వ తేదీ ఉదయం 10 గంటలకు అసెంబ్లీని వాయిదా వేశారు స్పీకర్.

## నీళ్లపై సభలో వాడీవేడిగా చర్చ

**లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు**

**సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్**

**హైదరాబాద్, జనవరి3 (నినాదం) :** తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.

## కాలుష్య పరిశ్రమలపై గట్టి చర్యలు

**మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**హైదరాబాద్, జనవరి3 (నినాదం) :** చౌటుప్పల్ ప్రాంతంలో పలు ఫార్మా కంపెనీలు కాలుష్యకారకంగా మారుతున్న క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలి గట్టి చర్యలు తీసుకుంటోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. చౌటుప్పల్‌లో 8 పరిశ్రమలకు జరిమానా విధించామన్నారు. మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భహంగా మాట్లాడుతూ...భువనగిరి ప్రాంతంలో 18 పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని, ఎక్కడైనా పరిశ్రమలు వాతావరణాన్ని కలుషితం చేస్తుంటే తమకు ఫిర్యాదు చేయొచ్చని సురేఖ తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి



చేస్తున్నట్టు వివరించారు. కొండగట్టు, వేములవాడ తదితర ఆలయాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని తమ సర్కారు హయాంలో అభివృద్ధి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సురేఖ అన్నారు. చౌటుప్పల్‌లో పారిశ్రామిక కాలుష్యంపై సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, కొండగట్టు ఆలయాభివృద్ధిపై భారాస సభ్యుడు ఎల్.రమణ ప్రశ్నించగా.. మంత్రి ఈ మేరకు స్పందించారు. ఇకపోతే ప్రత్యేక ప్రస్తావనల కింద సభ్యులు పలు ప్రశ్నలు అడిగారు. మత్స్య సహకార సంఘాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలని భారాస సభ్యుడు బండా ప్రకాశ్ కోరారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో అవినీతి జరిగిందని.. దీనిపై సిట్టింగ్ జడ్జి లేదా సభా సంఘంతో విచారణ జరిపించాలని తీన్మార్ మల్లన్న కోరారు. మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని భాజపా సభ్యుడు మల్క కొమరయ్య విన్నవించారు. ఎంఐఎం సభ్యుడు ఎఫెండీ, భారాస సభ్యులు వాణీదేవి, నవీన్ తదితరులు అడిగిన ప్రశ్నలను నోట్ చేసుకున్నామని మంత్రి వివేక్ తెలిపారు.

## బిసి కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మండలిలో సభ్యులకు మంత్రి పొన్నం హామీ**

**హైదరాబాద్, జనవరి3 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వివిధ వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, భూములు కూడా కేటాయించామని మండలిలో ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. గత ప్రభుత్వం కుల సంఘాలకు చేసిందేమీ లేదన్నారు. తమ సర్కారు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని.. అధికార, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. త్వరలో అన్ని కార్పొరేషన్లను బలోపేతం చేస్తామని తెలిపారు. వెనుకబడినవర్గాల నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొస్తామని వెల్లడించారు. శాసనమండలిలో శుక్రవారం సభ్యులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత ప్రశ్నోత్తరాల సమయం, అనంతరం ప్రత్యేక ప్రస్తావనలు.. ఆ తర్వాత వినతులు ఇచ్చేందుకు కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ ఏడాది బడ్జెట్లో బీసీ కార్పొరేషన్ భవనాలకు నిధులు కేటాయించాలని భారాస మండలిపక్ష నేత మధుసూదనాచారి కోరారు.

## మెదక్‌లో దారుణ ఘటన

**ప్రియుడి మోజులో భర్త దారుణ హత్య**

**మెదక్, జనవరి3 (నినాదం) :** మెదక్ జిల్లా శివంపేట మండలం తిమ్మాపూర్ లో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది భార్య.. మద్యం మత్తులో భర్త స్వామి (35) చెరువులో పడి చనిపోయినట్టుగా నమ్మించేందుకు ప్రయత్నం చేసింది. ఇక, పోలీసుల విచారణలో భార్య మౌనిక(28) అక్రమ సంబంధం బాగోతం బయటపడింది. అయితే, 12 ఏళ్ల క్రితం స్వామి, మౌనికలకు పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇక, తనకంటే తక్కువ వయస్సున్న సంపత్(23) అనే యువకుడితో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుంది. విషయం తెలియడంతో పంచాయితీ పెడతానని భర్త హెచ్చరించాడు. దీంతో ఎలాగైనా భర్తను చంపేయాలని మౌనిక ఎ÷లాన్ వేసింది. గత నెల డిసెంబర్ 22వ తేదీన మద్యం తాగి ఇంటికి వచ్చి నిద్రపోయిన స్వామి.. ఇదే అదనుగా భావించి ప్రియుడిని ఇంటికి పిలిచి ఇద్దరు కలిసి భర్త గొంతు నొక్కి చంపేశారు. ఇక, భర్త స్వామి చనిపోయిన తర్వాత బైక్ పై మృతదేహాన్ని తీసుకెళ్లి నెరేళ్లకుంటలో పడేసి మద్యం మత్తులో పడి చనిపోయినట్లు కిలేడి మౌనిక నమ్మించింది. అయితే, భార్య ప్రవర్తనలో మార్పు రావడంతో తమ స్టైల్లో పోలీసులు విచారించగా నేరం ఒప్పుకుంది. దీంతో మౌనికతో పాటు ఆమె ప్రియుడు సంపత్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు పోలీసులు.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

**అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి**

**జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు**

**సూర్యాపేట, జనవరి3 (నినాదం) :** తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు.



बैंक ऑफ़ इंडिया
Bank of India BOI
నిజామాబాద్ బ్రాంచ్,
బాలాజీ భవన్, వినాయక్ నగర్, నిజామాబాద్,
ఫోన్ నెం. 08462-220498/2220131,
ఇ-మెయిల్ ఐడి: Nizamabad.Telangana@bankofindia.co.in

**అనుబంధము-4 (రూల్ 8(1) చూడుము)**
**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా (సంస్థ పేరు)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: **02.09.2025** ప్రకారము **రుణగ్రహీత అయిన శ్రీ బాశెట్టి మహేందర్** వారిని నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 30,91,993.82 (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై మూడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే)** మరియు గృహ రుణానికి కొరకు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా **30.08.2025** తో ప్రభావితమగు 9.75% చొప్పు వడ్డీ, మరియు **రూ. 27,072/- (రూపాయలు ఇరవై ఏడు వేల డెబ్బై రెండు మాత్రమే)** వాహన రుణము కొరకు అమ్మకపు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా **30.08.2025** ప్రభావితమగు 10.10% చొప్పున వడ్డీతో.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 31 డిసెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిజామాబాద్ బ్రాంచ్** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 30,91,993.82 (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై మూడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే)** మరియు గృహ రుణానికి కొరకు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా **30.08.2025** తో ప్రభావితమగు 9.75% చొప్పు వడ్డీ, మరియు **రూ. 27,072/- (రూపాయలు ఇరవై ఏడు వేల డెబ్బై రెండు మాత్రమే)** వాహన రుణము కొరకు అమ్మకపు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా **30.08.2025** ప్రభావితమగు 10.10% చొప్పున వడ్డీతో.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

ఖాతా తిరిగి చెల్లింపు/వసూలు చేసిన మొత్తాన్ని పరిగణలలోనికి తీసుకున్న తరువాత ఈ తేది నాటికి రావలసిన బకాయి మొత్తం **రూ. 30,91,993.82 (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై మూడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే)** మరియు గృహ రుణము కోసం **30.08.2025** తో ప్రభావితమగు 9.75% చొప్పున వడ్డీ మరియు వాహన రుణ కోసం **30.08.2025** నుండి నెలవారి ప్రాతిపదికన 10.10% చొప్పు వడ్డీ వర్తిస్తుంది.

**స్థిరాస్తి యొక్క వివరణ**

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు సరిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ప్రస్తుతం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయబడినది, బోర్గావ్ (పి) గ్రా॥లోని గ్రామ పంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, ముగ్పాల్ మం॥, బోర్గావ్ (పి) గ్రా॥, సాయి శ్రీ మహాలక్ష్మి నగర్ వద్ద సర్వే నెం. 435/పి1 & 436/అ లలో మొత్తం విస్తీర్ణం (495.00) చ॥గ॥లు, రోడ్డు ప్రభావిత ఏరియా (49.49) చ॥గ॥లు, ప్రస్తుతం మిగిలిన విస్తీర్ణం (445.23) చ॥గ॥ల లేదా (372.25) చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 7, 8 & ప్లాట్ నెం. 9లోని భాగం (మూడు ప్లాట్లు) ఉన్న (55.65) చ॥గ॥లు లేదా (46.52) చ॥మీ॥ల భూమి అవిభాజ్యా వాటాతో పాటు ఖాళీ స్థలంలో నిర్మించబడిన "శ్రీనిధి హోమ్స్" అపార్ట్‌మెంట్ భవనము యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న ఆర్‌సిసి రూఫ్ నివాస ఫ్లాట్ నెం. 402 (మున్సిపల్ నెంబరు కేటాయించబడలేదు), సెల్లార్ అంతస్తులో కార్ పార్కింగ్ హక్కు మొ॥గు॥, కామన్ ఏరియా సదుపాయలతో కలుపుకొని (1310.00) చ॥అ॥ల విస్తీర్ణములో ఉన్న ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు (ఫ్లాట్ నెం. 402): ఉత్తరం:** లిఫ్ట్ & 9'-3" వెడల్పు కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

**శ్రీనిధి హోమ్స్ యొక్క మొత్తం ఆస్తి**

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు సరిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, ప్రస్తుతం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయబడినది, బోర్గావ్ (పి) గ్రా॥లోని గ్రామ పంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా, ముగ్పాల్ మం॥, బోర్గావ్ (పి) గ్రా॥, సాయి శ్రీ మహాలక్ష్మి నగర్ వద్ద సర్వే నెం. 435/పి1 & 436/అ లలో మొత్తం విస్తీర్ణం (495.00) చ॥గ॥లు, రోడ్డు ప్రభావిత ఏరియా (49.49) చ॥గ॥లు, ప్రస్తుతం మిగిలిన విస్తీర్ణం (445.23) చ॥గ॥ల లేదా (372.25) చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 7, 8 & ప్లాట్ నెం. 9లోని భాగం (మూడు ప్లాట్లు) ఉన్న ఖాళీ భూమిపై నిర్మించబడిన **"శ్రీనిధి హోమ్స్"** అపార్ట్‌మెంట్ భవనము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. (06), **దక్షిణం:** ప్లాట్ నెం. (09) భాగము, **తూర్పు:** 33'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** రోడ్డు.

తేది: 31.12.2025, ప్రదేశం: నిజామాబాద్ — సం/- అధీకృత అధికారి, (బ్యాంక్ ఆఫ్ ఇండియా)

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 31.01.2020 | డిమాండ్ నోటీసు తేది: 03.12.2025 |
|---|---|---|
| **(1) నల్లా గణేష్, తండ్రి నల్లా వాసుదేవ్,** వయస్సు: 53 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 2-5-447, రోడ్ నెం. 2, నరసింహా కాలనీ, నాగోల్, పీర్జాదిగూడ, హైదరాబాద్-500039, చిరునామా-2: నెం. 8-69/3, ద్వారకా నగర్, ఘట్‌కేసర్ మం॥, బోడుప్పల్, రంగారెడ్డి-500092, బి/ఓ: "కార్తికేయ ఇంజనీరింగ్ ఎంటర్‌ప్రైజెస్॥ యొక్క యజమాని, నెం. 7-4-228, గీతా నగర్, ఫెరోజ్‌గూడ, ఫెరోజ్‌గూడ, బాలానగర్, మేడ్చల్ (మల్కాజ్‌గిరి), 9030733469. **(2) నల్లా అన్నపూర్ణ, భర్త ఎన్. నాగేష్,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 2-5-447, రోడ్ నెం. 2, నరసింహా కాలనీ, నాగోల్, పీర్జాదిగూడ, హైదరాబాద్-500039, చిరునామా-2: నెం. 8-69/3, ద్వారకా నగర్, ఘట్‌కేసర్ మం॥, బోడుప్పల్, రంగారెడ్డి-500092, 6300567470. **(3) శాగ హరీష్, తండ్రి శాగ రాములు,** వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 6-80/1, ఖిలాషాపూర్ గ్రా॥, అంగన్‌వాడి పాఠశాల దగ్గర, రఘునాథపల్లి మం॥, అశ్వారావుపల్లి, వరంగల్-506244, బి/ఓ: "శ్రావ్య డయాగ్నస్టిక్ సెంటర్" యొక్క యజమాని, హబ్సిగూడ, హైదరాబాద్, 7207489223. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 61,91,558/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**BSRBGTF1904300017 - స్థిరాస్తి యొక్క వివరణ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ రెవెన్యూ మం॥, నాగోల్ పాత గ్రా॥, లక్ష్మినర్సింహా కాలనీ వద్ద సర్వే నెం. 81/రూ లో 167.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 139.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 247 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ప్లాట్ నెం. 189, **పడమర వైపు:** 30' వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 248, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 246.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 03.01.2026, ప్రదేశం: హైదరాబాద్ & వరంగల్ — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.09.2023 | డిమాండ్ నోటీసు తేది: 06.12.2025 |
|---|---|---|
| **(1) శ్రావణి కుసుమ, భర్త క్రాంతి కుమార్ కుసుమ, తండ్రి నర్సింహా రావు అంబటి,** వయస్సు: 36 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 7-12-డి290/డబ్ల్యుపి/831, రోడ్ నెం. 7, సత్యనారాయణపురం, పర్వతాపూర్, డి బి ఆర్ గార్డెన్ దగ్గర, ఘట్‌కేసర్-500039, బి/ఓ: "సాయి శ్రీ మోక్షా బోటిక్", ఇంటి నెం. 6-504, సాయి ఐశ్వర్య, రోడ్ నెం. 10, పర్వతాపూర్, మేడిపల్లి, హైదరాబాద్-501509, 8309129089, 9705335509. **(2) కుసుమ క్రాంతి కుమార్ కుసుమ, తండ్రి కుసుమ సమ్మయ్య,** వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 7-12-డి290/831, రోడ్ నెం. 7, సత్యనారాయణపురం, పర్వతాపూర్, ఘట్‌కేసర్-500039, బి/ఓ: "బిల్డింగ్ వర్క్స్ బిజినెస్", పైన తెలిపిన నివాస చిరునామా వలె, 9618980306, 9603959459. **(3) కుసుమ సమ్మయ్య, తండ్రి కుసుమ రామ స్వామి,** వయస్సు: 61 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 12-246, కాకతీయ కాలనీ, హుజురాబాద్, కరీంనగర్, తెలంగాణ-505468, 9985408808. **(4) కిరణ్ కుమార్ అగ్ర, తండ్రి అర్జునయ్య అగ్ర @అలియాస్ అగ్ర అర్జున్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 7-1-2/25, ఫిరోజ్‌గూడ, న్యూ బోయిన్‌పల్లి, రంగారెడ్డి-500011, చిరునామా-2: ఇంటి నెం. 10-123, కమ్మగూడెం, రామన్నపేట, నల్గొండ, తెలంగాణ-508113, బి/ఓ: "మెటీరియల్ సప్లై బిజినెస్॥, పైన తెలిపిన నివాస చిరునామా-1 వలె, 9550515339 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 26,17,248/- | రుణము మొత్తం రూ. 15,00,000/- |

**HMYTNTF2109300003 - స్థిరాస్తి యొక్క వివరణ:** కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ గ్రా॥ మరియు మం॥, గాంధీనగర్, కాకతీయ కాలనీ వద్ద సర్వే నెం. 2366 లో 150 చ॥గ॥లు లేదా 136 చ॥మీ॥ల విస్తీర్ణము గల గృహము నెం. 12-12-246 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** కె. బహవన్ రెడ్డి ప్లాటు, **పడమర వైపు:** డి. దామోదర్ రెడ్డి ప్లాటు, **ఉత్తరం వైపు:** 18' అడుగుల రోడ్డు, **దక్షిణం వైపు:** 24' అడుగుల రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 03.01.2026, ప్రదేశం: హైదరాబాద్, కరీంనగర్ & నల్గొండ — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## ఓటర్ జాబితాలో తప్పులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తాం

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 3 (నినాదం):**

నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భవన్ నందు నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ ల అధ్యక్షులు, ఇంచార్జీ లకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి అధికారులు ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని, ఆ జాబితాలో ఎన్నో తప్పులను మేము గుర్తించామన్నారు. అన్ని డివిజన్ లలోని మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, ఇంచార్జీ ఓటర్ జాబితాను పరిశీలించారు.బీజేపీ నాయకుల మాదిరిగా కేవలం పది నిమిషాలు చూసి తప్పులు ఉన్నాయని అధికారుల దగ్గరికి వెళ్ళే సంస్కృతి కాంగ్రెస్ పార్టీది కాదన్నారు. బీజేపీ నాయకులు కాంగ్రెస్ లో అభ్యర్థులు లేరని మాట్లాడుతున్నారని ఒక్కసారి కాంగ్రెస్ కార్యాలయాన్ని చూసి ఆ మాట మాట్లాడాలని ఒక్కో డివిజన్ నుండి దాదాపు 10 మంది పోటీలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ నెల 5 వ తేదీన మున్సిపల్ కమిషనర్ ను,6 వ తేదీన కలెక్టర్ ని ఓటర్ జాబితాలో తప్పులపై కలుస్తామని తెలిపారు.



## జన వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 3 (నినాదం):**

సావిత్రి భాయి పూలే జన్మదినం సందర్భంగా జన వికాస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయురాళ్ళకు ఘనంగా సన్మానం చేశారు.శనివారం నవీపేట్ మండలందర్యాపూర్ ప్రైమరీ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు సన్మానించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో డాంగే శ్రీకాంత్ (బబ్లూ), శేఖర్,జన,ఒడ్డే రవి, సాయితేజ, చింటూ, దర్యాపూర్ యువత పాల్గొన్నా రు.



## మున్సిపల్ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయకుండా, బోగస్ ఓట్లను తొలగించాలి

### ఆర్మూర్ బీజేపీ నాయకుల డిమాండ్

**ఆర్మూర్, జనవరి 3 ( నినాదం)**

ఆర్మూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు మందుల బాలు ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల బోగస్ ఓటర్ల జాబితా తొలగింపు, సరిదిద్దాలని శనివారం రోజున బిజెపి పట్టణ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ కంచెటి గంగాధర్, జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, జిల్లా మాజీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు యామాద్రి భాస్కర్ మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్టు తప్పుల తడాఖా ఉందని ఆరోపించడం జరిగింది. పట్టణంలోని ఓటర్ల సంఖ్య పదివేల పైచీలకు పెరగడం అందులో పురుషులు అధికంగా ఉండడం మహిళల ఓటర్లు పెరగకపోవడం అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. బోకస్ ఓట్లను వెంటనే తొలగించే బాధ్యత మున్సిపల్ కమిషనర్ తీసుకోవాలని సూచించడం జరిగింది. ఓటర్ల విభజన వార్డుల విభజన కూడా సరిగ్గా లేదని వీటిని వెంటనే సరి చేయాలని దాని తర్వాతనే ఎన్నికల ఓటర్ల తుది జాబితాను విడుదల చేయాలని ఆరోపించడం జరిగింది. వార్డులు విభజన సరిచేసిన తర్వాతనే డ్రాఫ్ట్ను విడుదల చేయాల్సి ఉండే కానీ ఇలా గందరగోళంగా ఓట్లని డ్రాఫ్టన్ విడుదల చేసి ఎన్నికలకు వెళ్దాం అనుకుంటే మాత్రం అవకతవకలు జరిగే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కండిష్ ప్రశాంత్, కుకునూరు లింగన్న, పెద్దోళ్ల భరత్, తదితరులు, పాల్గొన్నారు.




## స్త్రీ విద్యను భారతదేశంలో ప్రవేశ పెట్టిన ఘనత పూలే దంపతులది: డి ఈ ఓ అశోక్

### పూలే దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలి

#### బిసి ఉపాధ్యాయ సంఘంజిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 3 (నినాదం):**

స్త్రీ విద్య ను భారతదేశంలో మొదటగా ప్రవేశ పెట్టిన ఘనత పూలే దంపతులకు చెందుతుందని డిఇవో అశోక్ అన్నారు. శనివారం సావిత్రి బాయి పూలే 195 వ జయంతి సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ హనుమాన్ జంక్షన్ లో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే ప్రముఖ సంఘ సంస్కర్త అని, ఆధునిక భారత దేశంలో స్త్రీ విద్య ను మొదట గా ప్రవేశ పెట్టిన ఘనత ఆమెకే చెందుతున్నారు. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ పూలే దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇవ్వాలని, పూలే దంపతుల విగ్రహాలను నూతన పార్లమెంట్ భవనం లో ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జీవిత చరిత్ర ను పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశం గా చేర్చాలన్నారు. జిల్లా కేంద్రంలో పూలే దంపతుల కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 10 వ తేదీన న్యూ అంబేద్కర్ భవనం లో 100 మంది ఉద్యోగ ఉపాధ్యాయినులకు సావిత్రి బాయి పూలే పురస్కారాల కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, డిసిసిబి సెక్రటరీ సీతయ్య, బిసిటియు అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కోశాధికారి రాజు, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్, వరప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ భూములకు నకిలీ పట్టాలు

### అటవీ భూమిని దొడ్డిదారిలో అమ్మ చూపుతున్నారు: రేణుక అక్షర మహిళా సంఘం



**మణుగూరు జనవరి 3 (నినాదం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఫారెస్ట్ అధికారులు తీరు కంచె చేను మేసిన చందాగా మారిపోతుంది. అడవులను రక్షించాల్సిన అధికారులే అడవులనే భక్షిస్తున్నారు అక్రమార్కులను కాపాడుతున్నట్లు రేణుక చౌదరి అక్షర మహిళా మండలి ఆరోపించింది. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గుట్టమల్లారం ప్రాంతంలో దట్టమైన రిజర్వ్ ఫారెస్ట్లను ఇసుక ర్యాంపుల కోసం అడివి శాఖ అధికారులు డిపార్ట్మెంట్ రూల్స్ ను పక్కకు పెట్టి దశాబ్దాల కాలం నాటి అడవులను నరికి గోదావరి నుంచి ప్రధాన రహదారికి రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. దానిపై మొదటి నుంచి అక్షర మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో ఆ రహదారిని ఫారెస్ట్ అధికారులే తాత్కాలికంగామూసివేశారు. దీంతో స్థానిక గిరిజను లు కోర్టును ఆశ్రయించగా ఫారెస్ట్ అధికారులకు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయబడ్డాయి. దీంతో వెంటనే ఫారెస్ట్ అధికారులు మాట మారుస్తూ ఈ భూములు వెన్నెల జలపాతం కోసం మెరుగైన రహదారి సౌకర్యం కోసం ఏర్పాటు చేసేందుకే ఇక్కడ ఉన్న చెట్లను నరకడం జరిగిందని తప్పుడు సమాచారాన్ని ఉన్నత అధికారులకు కోర్టును కి ఇవ్వడం జరిగిందని వారు ఆరోపించారు. వెన్నెల జలపాతం ఒకవైపు ఉంటే ఈ ఇసుక కోరీల కోసం ఏర్పాటు చేసిన రహదారి మరోవైపు ఉండటం దానికి దీనికి సంబంధం లేకుండా ఉందని వారుఆరోపించారు. వాస్తవాలను మరుగును పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా అటవీశాఖ అధికారులను చట్టప్రకారం శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. అసలు వెన్నెల జలపాతానికి రహదారి కోసం రిజర్వ్ ఫాస్ట్ ఫారెస్ట్ను నరికిన అధికారులకు ఎవరు నుంచి అనుమతులు ఇచ్చారు బహిర్గతంచేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గనిబోయిన గుంపులో 30 ఎకరాలు ఫారెస్ట్ భూమికి టెంపరరీ పట్టాలను సృష్టించారు అని వారు ఆరోపించారు. అటవీ భూమికి దొంగ పట్టాలు పుట్టించిన వారితో పాటు అందుకు సహకరించిన అటవీ అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి సదరు భూమిని స్వాధీనం చేసుకోపోతే అటవీ అధికారులను ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని వారు హెచ్చరించారు. ఎంతో విలువైన రిజర్వ్ ఫారెస్ట్ నరికి ఫోర్ లైన్ రోడ్లు వేసి న పట్టించుకోని అడవి అధికారులు సాధారణ ప్రజలను ఇబ్బందులు గురి చేసారని వారు ఆరోపించారు. ఇసుక రాంపులకు దారి ఇచ్చేందుకు అనుమతులు ఉన్నాయని చెప్పి గుట్ట మల్లారం వద్ద రిజర్వ్ ఫాస్ట్ భూముల్లో చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. కలెక్టర్ అనుమతులు ఇచ్చారని చెబుతూ గుట్ట మల్లారం వద్ద ఇసుకరాంపుల కోసం మామూలు మత్తులో వేల సంఖ్యలో వృక్షాలను నరికి రోడ్లు వేసి నా అటవీ అధికారులు అడవిని రక్షించాల్సిన వాళ్లే అడవిని బక్షించారని వారు ఆరోపించారు. అలాగే కమలాపురం రాయిగూడ వంటి ప్రాంతాల్లో వారి సొంత భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటేనే తమ భూమి అంటూ స్వాధీనం చేసుకుని నిబంధనలను వల్లించే అటవీ అధికారులు కొన్ని వేల చెట్లను తొలగించి వన్య ప్రాణుల ఆవాసం లేకుండా చేస్తే కళ్ళు అప్పగించి ఎందుకు చూస్తున్నారని వారు ఆరోపించారు. బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి అదే దారి గుండావెళ్లిన ఇసుక లారీలు వద్ద వంద నుంచి 200 రూపాయలు వసూలు చేసిన అడవి శాఖ అధికారులు ఎవరి అనుమతితో వసూలు చేశారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పుడు వాస్తవాలు బహిర్గతం కావడంతో జలపాతాలకు దారి అంటూ మాట మార్చి ప్రజలను పక్కదో పట్టించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై అడివిశాఖ అధికారులను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కలిసి విషయాన్ని వివరించి అడ్డగోలుగా అడిగిన నరికిన అటవీశాఖ అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునే వరకు విశ్రమించేది లేదని వారు పేర్కొన్నారు. గనిబోయిన గుంపు లోని 30 ఎకరాలు ఫారెస్ట్ పట్టా భూమిని గిరిజన పేదలకు పంచాలని అప్పుడు వరకు ఫారెస్ట్ అధికారులపై పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. దీని వెనక ఉన్న బడా బాబుల కుట్ర బయటికి వచ్చేంతవరకు ఫారెస్ట్ సబ్ డివిజనల్ అధికారి ఆఫీస్ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డబోయిన రేణుక, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ నెస్‌పై దృష్టి సారించాలి

### స్కూళ్లు, కాలేజీల వాహనాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలి

### సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం

### భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి03(నినాదం)**

ఫిట్ నెస్ పై దృష్టి సారించాలని, స్కూళ్లు, కాలేజీల వాహనాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని, సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దామని భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు – 2026 లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ముందుగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నిర్దిష్ట సైన్ బోర్డులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా నిత్యం వాహన తనిఖీలు చేపట్టి అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యంగా స్కూళ్లు,కాలేజీలకు విద్యార్థులను తరలించడానికి ఉపయోగించే బస్సులు,వాహనాల విషయంలో ఖచ్చితమైన నియమ,నిబంధనలను పాటించే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై నిత్యం వాహన తనిఖీలు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పొగమంచు కారణంగా ప్రమాదాలు జరగకుండా వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ,ప్రయివేట్ బస్సుల ఫిట్ నెస్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సీహెచ్.శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ ఎం.శ్రీనివాస్,మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్స్ వి.వెంకటరమణ, డి.మనోహర్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్స్ ఫారుక్, రాజశేఖర్ రెడ్డి, అశోక్, రాకేష్, శ్వేత, మానస తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కాలమానిని ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్ వి రమణమూర్తి

**ఖమ్మం, జనవరి 03(నినాదం):**

విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కాలమానిని ఖమ్మం టౌన్ ఏసీపి ఎస్వీ రమణమూర్తి శనివారం ఖమ్మంలోని విశ్రాంత పోలీసు అధికారుల సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ విశ్రాంత అడిషనల్ ఎస్పీలు ఎస్వీ ప్రతాపరెడ్డి, బి అశోక్ కుమార్, ఆర్ సాయి బాబా విశ్రాంత డిఎస్పీలు సదానంద్ సింగ్, ఆకుల వెంకయ్య ఇంకా సంఘ కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**కొత్తగూడెం, జనవరి03(నినాదం)**

బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడి పందాల స్థావరంపై దాడి చేసి 09 మంది వ్యక్తులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు. అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు, 08 సెల్ ఫోన్లు, 08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను, 12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు, బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌ను పరిశీలించిన ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ

**పాలేరు జనవరి 03 ( నినాదం)**



పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలం,శనివారం అజయ్ తండా గ్రామ పంచాయతీ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ, ఓం ప్రకాష్,ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ, లక్ష్మీ భవాని సందర్శించి.అజయ్ తండ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా గురించి మరియు పైపులైన్ల గురించి మరియు ప్రభుత్వ పాఠశాలలో గల వాటర్ ట్యాంక్,లను పరిశీలించినారు.అజయ్ తండా కొత్త కాలనీలో సపరేటుగా నీటి పైపులైను వేయాలని కోరినాము సదరు విషయాన్ని పై అధికారులకు తెలియపరుస్తాము అని అన్నారు. అజయ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ తేజావత్ శివాజీ కార్యదర్శి షేక్ ఇబ్రహీం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ రామారావు,బోరు మెకానిక్ తమ్మినేని నాగేశ్వరావు,మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ పాషా పంచాయతీ సిబ్బంది తేజావత్ గోపి భానోత్ నాగేశ్వర రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలికకు లైంగిక వేధింపులు... పోక్సో కేసు నమోదు



**దమ్మపేట, జనవరి 3(నినాదం):** ఏడవ తరగతి చదువుతున్న బాలికపై వరసకు బంధువైన ఓ కామాంధుడు లైంగిక వేధింపులకు గురిచేసిన ఘటన మండలంలో కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే మండలంలోని ఓ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. విద్యార్థిని పై దగ్గర బంధువైన ఓ కామాంధుడు లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఆ బాలిక తల్లి దగ్గర తల్లడిలింది. సదరు బాలిక తల్లి తమ కూతురుకు జరిగిన దారుణం పై స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, ఈ మేరకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు విచారణ చేపట్టి నిందితుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.



## ఆదివాసి ఆస్తిత్వాన్ని కాపాడాలి

### అభివృద్ధిలో ఆదివాసీలను ముందుంచాలి ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ

**గుండాల, జనవరి 3 (నినాదం):**

గుండాల మండలంలో గెలుపొందిన నూతన సర్పంచ్ లకు ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ మంజు భార్గవి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.లింగగూడెం గ్రామ పంచా యతీ సర్పంచ్ ఎన్నికలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచినా చింత వెంకటేశ్వర్లను మాజీ ఎంపీపీ దంపతులు మంజు భార్గవి, కిషోర్ బాబు ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆళ్లపల్లి మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఆదివాసీ సంఘాల నుండి స్వతంత్ర అభ్యర్థిగా, ఇన్ని రాజకీయ పార్టీల పోటీలో కూడా లింగ గూడెం గ్రామ పంచాయతీ నుండి సర్పంచ్ గా గెలవడం చాలా అభినందనీయమనీ అన్నారు. నూతన సర్పంచ్ లు ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలు, పిసా చట్టాన్ని అమలు చేసే విధంగా చర్యలు చేపడుతూ ఆదివాసీలను చైతన్యం పరచే విధంగా సర్పంచ్ ల పాలన ఉండాలనీ అన్నారు. ఆదివాసీ హక్కులు కోసం నిరంతరం పోరాడిన జవ్వాజి లక్ష్మి నారాయణ ఆశయాలను గుండాల మండలం లో కొనసాగిస్తూ ఆదివాసీ ఆస్తిత్వం నూ కాపాడాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఈసం సాంబయ్య, మోకాళ్ళ ప్రభాకర్, రవి, రమేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స నిమిత్తం నిరుపేద కుటుంబానికి ఎల్‌ఓసి

### అందజేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**ఆర్మూర్, జనవరి 3 (నినాదం):**



బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం లోని ఉప్లూర్ గ్రామానికి చెందిన కండ్లి పోసాని అనే మహిళకు కాలికి సంబంధించిన ఆపరేషన్ కొరకు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లొ చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్పించారు. ఆపరేషన్కు వైద్యులు ఖర్చులు అధికంగా అవుతాయని వైద్యులు తెలియజేయడంతో, ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చికిత్స నిమిత్తం రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి బాధితురాలికి చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేయడం పట్ల, బాధిత కుటుంబ సభ్యులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి రెండు లక్షల ఎల్.ఓ.సి. అందజేసిన ఎమ్మెల్యే

**ఆర్మూర్, జనవరి 3( నినాదం)**

మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామానికి చెందిన గజ్జల గౌరీ హృద్రోగ సంబంధిత సమస్యతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం, హైదరాబాదు లోని నిమ్స్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ కోరకు తీసుకువెళ్లి హాస్పిటల్లో చేర్పించారు. చికిత్స చికిత్స నిమిత్తం అధిక డబ్బులు అవసరం కాగా, పేద కుటుంబం కావడంతో స్థానిక నాయకులు బాల్కొండఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో బాల్కొండ ఎమ్మెల్యే స్పందించి చికిత్స నిమిత్తం 2,00,000 రూపాయల ఎల్.ఓ.సి. మంజూరు చేయించి, శనివారం రోజున హైదరాబాద్ లోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డినివాసంలో బాధితుని కుటుంబ సభ్యులకు ఎల్.ఓ.సి. కాపీ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి, కృషి చేసిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## పవర్ హౌస్‌లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 3 (నినాదం):**



చదువుల తల్లి సంఘసంస్కర్త మహనీయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పవర్ హౌస్ లోని గోల్డెన్ జూబ్లీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాలుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, గౌరవ అతిథులుగా బిజీ టెక్నికల్ అల్జాపూర్ రమేష్, డి. వెంకటరమణ, మహిళా సోదరులు ఉమారాణి సుహాసిని,సుమిత, రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఈ టి రమేష్ మాట్లాడుతూ 175 సంవత్సరాల క్రితం మొదటి మహిళా పాఠశాలను స్థాపించి మనతో సమాన స్థాయికి వచ్చే విధంగా ఆ మహనీయురాలు మహిళలకు చదువు చెప్పడం తోనే సాధ్యమైందని,మనమందరం కూడా మహిళలను గౌరవించిన రోజే ఆ మహనీయురాలికి నిజమైన నివాళి అన్నారు. వెంకటరమణ డి ఈ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవ స్థానం ఇవ్వాలని, ఆఫీసులలో మహిళల అవసరాలకు, వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు మనం ముందుండాలి అన్నారు. సభ అధ్యక్షులు ఎస్ ఏ ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయులు సావిత్రి బాయి పూలే గారి జన్మదినం నాడు స్మరించడమే కాకుండా వారు చేసినటువంటి సూచించినటువంటి అడుగుజాడల్లో నడిచిన రోజే ఆమెకు నిజమైన నివాళి అన్నారు. 175 సంవత్సరాల క్రితం పూలే దంపతులు చేపట్టిన సంస్కరణలో వారికి చేదోడుగా ఉన్నటువంటి షేక్ ఫాతిమా బి కూడా నివాళులు ఆ సంస్కరణ మూలంగానే మన దేశానికి మహిళా ప్రధానులు రాష్ట్రపతులు కాగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు వివిధ సంఘాల నాయకులు రఘునందన్, పి గంగాధర్, గంగారాం నాయక్, తోట రాజశేఖర్, మన్మోహన్, ఆర్ చంద్రశేఖర్, వేణుగోపాల్, రాజేందర్, రాజేందర్ గౌడ, దాదాపు 200 మంది ఉద్యోగిని ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓనమాలు నేర్పిన బడిలోనే గౌరవం

### ఇరవై ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో సర్పంచ్‌కు సన్మానం

### నాడు విద్యార్థి.. నేడు పాలకుడు.. లావుడ్యా పూర్ణకు దక్కిన అరుదైన గౌరవం

### స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : లావుడ్య పూర్ణ

**కొత్తగూడెం, జనవరి 3(నినాదం)**



రేగళ్ల పెద్దతండా ఆశ్రమ పాఠశాల నేడు చరిత్రాత్మక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది. ఇరవై సంవత్సరాల క్రితం ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన లావుడ్య పూర్ణ, ఈ రోజు గ్రామ సర్పంచ్‌గా అదే పాఠశాలలో ఉపాధ్యాయుల చేతుల మీదుగా సన్మానింపబడటం భావోద్వేగ క్షణంగా మారింది. అక్షరాలు నేర్పిన గురువుల ఎదుట ప్రజాసేవ బాధ్యతతో నిలిచిన ఈ సందర్భం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే దృశ్యంగా నిలిచింది. నాడు ఓనమాలు నేర్చుకున్న పాఠశాలలో సర్పంచిగా ఎన్నికై ఇదే పాఠశాలలో సన్మానం పొందడం పట్ల లావుడ్యా పూర్ణ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "నన్ను తీర్చిదిద్దిన ఈ పాఠశాల అభివృద్ధే నా బాధ్యత. మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సమస్యలు, పాఠశాల అవసరాల పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. అక్షరాలు నేర్పిన గురువుల ఎదుట ప్రజాసేవ సంకల్పాన్ని ప్రకటించడం కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూర్చింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి సరికొత్త నాంది

## సీఎం నారా చంద్రబాబునాయుడు



**అమరావతి, జనవరి3 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సతాలీతాలను ఇస్తున్నాయని సీఎం నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర ఆరంభంలోనే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేలా ప్రవేశపెట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమం, పారదర్శకమైన విధానాలు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మారుస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల పంపిణీలో జాప్యం లేకుండా, పారదర్శకత కోసం దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన 'ఎస్క్రో ఆధారిత మెకానిజం' ద్వారా పెట్టుబడిదారులకు భరోసా లభిస్తోందన్నారు. దీనివల్ల నిర్ణీత సమయంలోనే ప్రోత్సాహకాలు నేరుగా అందుతాయని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధిపై తమకున్న స్పష్టమైన విజన్‌ను నమ్మి ఆంధ్రప్రదేశ్‌ను తమ వ్యాపార గమ్యస్థానంగా ఎంచుకున్న పెట్టుబడిదారులకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంగాల వారీగా ప్రత్యేక పారిశ్రామిక విధానాలను తీసుకురావడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ విజయానికి ప్రభుత్వ యంత్రాంగం చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. అయితే ఈ మైలురాయి ప్రగతికి ఆరంభం మాత్రమేనని తెలిపారు. రాబోయే రోజుల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రాన్ని సుస్థిర అభివృద్ధి పథంలో నడిపిస్తామని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా.. ప్రతి ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.

# అంతర్వేది రథ శకలాల నిమజ్జనం

## మరోమారు వాయిదా వేసిన దేవాదాయశాఖ

**అమరావతి, జనవరి3 (నినాదం):** బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మరింత విస్తృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించింది. భక్తుల మనోభావాల నేపథ్యంలో నిమజ్జన ప్రక్రియను మరో ముహూర్తంలో అత్యంత శాస్త్రబద్ధంగా జరపాలని దేవస్థానం, దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# తెలుగు మహాసభలకు అంకురార్పణ

## శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం

**గుంటూరు, జనవరి3 (నినాదం):** మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

# సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేస్తాం



**గుంటూరు, జనవరి3 (నినాదం):** గుంటూరులోని శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శంకర్ విలాస్ సెంట్రల్ రైల్వే బ్రిడ్జ్ పనులను ఆయన శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే బ్రిడ్జికి సంబంధించిన పిల్లర్ల నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని సాంకేతిక అనుమతులు కూడా సాధించినట్లు తెలిపారు. సౌత్ సెంట్రల్ రైల్వే నుంచి తుది అనుమతి లభించిన వెంటనే, రాబోయే 10 నుంచి 15 రోజుల్లోనే భారీ క్రేన్లను రంగంలోకి దించుతామన్నారు. బ్రిడ్జి సెంటర్ పార్ట్ తొలగింపు పనులను యుద్ధప్రతిపాదికన ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఎదురవుతున్న భూసేకరణ, స్థానిక షాపుల యజమానుల సమస్యలపై ఇప్పటికే అధికారులతో చర్చలు జరిగాయన్నారు. వీటిని త్వరలోనే సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు. నిధుల విషయంలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. తొలుత రూ. 100 కోట్లుగా ఉన్న అంచనా వ్యయం ప్రస్తుతం భూసేకరణ, పరిహారంతో కలిపి సుమారు రూ. 160 కోట్లకు చేరుకుందని పేర్కొన్నారు. జూలై 27, 2025న ప్రారంభమైన ఈ నిర్మాణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై, 2027 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి పునరుద్ఘాటించారు.

## తెలుగు భాష వల్ల మనకు గుర్తింపు

### జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ



**గుంటూరు, జనవరి3 (నినాదం):** తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మనిషికి పుట్టుకతోనే మాతఅబంధం, భాషాబంధం ఏర్పడతాయన్నారు. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది అని తెలిపారు. మనందరం భాష వల్ల బంధువులం అని అన్నారు. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి అని చెప్పారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి అని కోరారు.

# వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

## దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా మూలాలు ఇక్కడే

### కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జనవరి3 (నినాదం):** వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని ప్రశంసించారు.

# అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం



**అనకాపల్లి, జనవరి3 (నినాదం):** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎస్‌వీఎస్ కంపెనీలో ప్రమాదవశాత్తూ మంటలు రేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 14 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. దట్టమైన పొగలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదంపై అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి

**అనంతపురం, జనవరి3 (నినాదం):** అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32), రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు. అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరుగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

# సిఎం చంద్రబాబు దార్శనికతే పెట్టని కోట

## పెట్టుబడుల్లో ఎపికి అగ్రస్థానంపై ఆనందం

## హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్య



**అమరావతి, జనవరి3 (నినాదం):** పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా నిలవడంపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు, మంత్రి నారా లోకేశ్ నిబద్ధతకు నిదర్శనంగా.. పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందని వ్యాఖ్యానించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా ? అఓఎఇ విడుదల చేసిన నివేదిక ప్రకారం 25.3 శాతం వాటాతో ఆంధప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు హోంమంత్రి అనిత. 2025 ఏప్రిల్ –డిసెంబర్ మధ్య రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల వాటా గణాంకాలు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధిని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో వేధింపులు, కక్ష సాధింపులతో పతనావస్థకు చేరిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏపీ పారిశ్రామిక అభివృద్ధి పరంగా ముందుకు దూసుకెళ్తుందని వెల్లడించారు హోంమంత్రి అనిత. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్ వంటి సంస్కరణల ద్వారా పెట్టుబడిదారుల్లో పెరిగిన నమ్మకమే రాష్ట్రాన్ని టాప్ ప్లేస్‌కు చేర్చడంలో కీలకంగా నిలిచిందని వివరించారు. కేవలం 18 నెలల్లో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగ అవకాశాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# తెలుగు కేవలం భాష కాదు.. మన జీవన విధానం

## ప్రపంచ తెలుగు మహాసభల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**గుంటూరు, జనవరి3 (నినాదం):** గుంటూరులో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల వేదికగా ఆంధ్రప్రదేశ్ ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలుగు భాషా పరిరక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు కేవలం ఒక భాష మాత్రమే కాదని, అది మన జీవన విధానమని ఆయన కుండ బద్దలుగొట్టారు. మారుతున్న కాలంలో పల్లెల్లో సైతం తెలుగు సంప్రదాయాలు, భాష కనుమరుగుకావడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో తల్లులు పిల్లలకు చందమామ పాటలు పాడి వినిపించడం మానేశారన్నారు. అందుకు బదులుగా సెల్ ఫోన్లకు అలవాటు చేసి అన్నం తినిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంగ్లీషు నేర్చుకోవడం అవసరమే కానీ, మాతృభాషను విస్మరించడం తగదని అభిప్రాయపడ్డారు. పిల్లలకు తెలుగు విశిష్టతను వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన గుర్తుచేశారు. తెలుగు భాషా ఖ్యాతిని ఖండాంతరాలకు విస్తరింప జేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కుతుందని స్పీకర్ కొనియాడారు. ఎటువంటి గ్రాఫిక్స్ టెక్నాలజీ అందుబాటులో లేని సమయంలోనే ఎన్టీఆర్ ఒకే సినిమాలో మూడు భిన్నమైన పాత్రలు పోషించారని గుర్తు చేశారు. తద్వారా తెలుగు వారి సత్తా చాటారని అన్నారు. కానీ నేటి సినిమాల్లో గ్రాఫిక్స్ తప్ప విషయం ఉండటం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. సంక్రాంతి, ఉగాది వంటి పండుగలకు పాత వైభవాన్ని తీసుకురావాలని తెలుగు ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగు భాషాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ మహాసభల్లో లోతుగా చర్చించాలని కోరారు. ఒక స్పష్టమైన కార్యాచరణను రూపొందిస్తే, దానిని అసెంబ్లీలో తీర్మానంగా ప్రవేశపెట్టి అమలు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు బాసట

## అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్



**విజయవాడ, జనవరి3 (నినాదం):** ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# ఆరు నెలల్లో మౌలిక వసతులు పూర్తి


## మంత్రి నారాయణ



**అమరావతి, జనవరి3 (నినాదం):** అమరావతి రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. రాజధాని గ్రామాల్లో కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఆయన తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి శ్రవణ్ కుమార్‌తో కలిసి గ్రామ సభలలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మొదటి రోజు నేలపాడు, మల్కాపురం గ్రామాల్లోని నివాసితులు, రైతులు, అధికారులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. రాజధాని నిర్మాణంలో భాగంగా చేపట్టిన ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్లాట్ల అభివృద్ధి, ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాల పురోగతిని ఆయన వివరించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాబోయే ఆరు నెలల్లోగా పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ధీమా వ్యక్తం చేశారు. గతంలో నిలిచిపోయిన లేఅవుట్ ఫార్మేషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని పేర్కొన్నారు. రైతులకు కేటాయించిన ప్లాట్లలో అన్ని సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం అని తెలిపారు. ప్రధానంగా రహదారుల అనుసంధానం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత అభివృద్ధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వారి భాగస్వామ్యంతోనే నవ్యాంధ్ర రాజధానిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. అనంతరం రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ భవన నిర్మాణాలను పరిశీలించారు. 4,026 గృహ సముదాయాల నిర్మాణం జరుగుతోందన్నారు. 500 గ్రౌండ్ ఫ్లోర్ నివాసాలు మినహా మిగతావన్నీ మార్చి 31 నాటికి పూర్తి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. మంత్రులు, జడ్జిల నివాసాల్లో బ్రిక్స్ వర్క్ పూర్తయ్యిందన్నారు. జనవరి 7 నుంచి రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రారంభించనున్నాం అన్నారు. ల్యాండ్ పూలింగ్ కు మెజారిటీ ప్రజలు అంగీకరించారని తెలిపారు. కొందరు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

# విజయవాడ దుర్గమ్మకు కాసుల వర్షం..

## 16 రోజుల్లో రూ. 3.06 కోట్ల ఆదాయం



**విజయవాడ, జనవరి3 (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం హుండీ లెక్కింపును ఘనంగా నిర్వహించారు. గత 16 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో రూ. 3,06,84,124 నగదు ఆదాయం సమకూరింది. నగదుతో పాటు భక్తులు తమ మొక్కుల రూపంలో 341 గ్రాముల బంగారం, 3.500 కిలోల వెండి వస్తువులను అమ్మవారికి సమర్పించుకున్నారు. ఇటీవల ముగిసిన భవానీ దీక్షల విరమణ, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో భక్తుల రద్దీ భారీగా పెరగడంతో ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందని ఆలయ అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా ఈసారి హుండీలో విదేశీ కరెన్సీ విపరీతంగా లభించడం విశేషం. అమెరికా డాలర్లు, యూరోలు, సింగపూర్ డాలర్లతో పాటు పలు దేశాలకు చెందిన నోట్లను భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపు ప్రక్రియలో ఆలయ సిబ్బంది తో పాటు స్వఛ్ఛంద సేవకులు పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఇంద్రకీలాద్రిపై మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు వెచ్చిస్తామని దేవస్థాన అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.



# పులులతోనే అడవులకు మనుగడ !

సంపాదకీయం

పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగ దంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢకోనీ ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాద ముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.



# బంగ్లాలో ఆగని దాడులు

## వరుస దాడుల్లో హిందువుల హతం

## తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

ఢాకా,జనవరి3 :

బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి



## వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు

**ఆదిలాబాద్,జనవరి3(నినాదం):**

ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు.బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్ట, చర్లబూత్కూర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాద ముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# దృష్టిదోషం ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకోలేమా!

## (04 జనవరి "ప్రపంచ బ్రెయిలీ దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగ వైకల్యం ఉన్న అభాగ్యుల ఉన్నారు. వీరిలో దృష్టి లోపం లేదా దోషం ఉన్న వారు జీవితాంతం చీకటిలో బతుకుతూ, పౌర సమాజానికి దూరంగా, పరిమిత కదలికలతో దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంధులు ఆరోగ్య సంరక్షణ, ఉద్యోగ ఉపాధులు, విద్యాభ్యాసం లాంటి కనీస అవసరాలకు దూరంగా బతుకులను ఈడుస్తున్నారు. అంధుల్లో అధిక శాతం పేదరికం, హింస, నిర్లక్ష్యం, దుర్వినియోగం, స్వేచ్ఛ, ఒంటరితనం, పరిమిత సమాచారం, మానవ హక్కుల ఉల్లంఘనలను నిత్యం అనుభవిస్తున్న వారే అధికంగా ఉండడం విచారకరం. దృష్టి దోషంతో బాధపడుతున్న వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడం, వారి అభ్యున్నతికి కృషి చేయడం, విద్యావకాశాలు కల్పించడం, ఉద్యోగ ఉపాధుల్లో వారికి పెద్ద పీట వేయడం లాంటి లక్ష్యాలను అధిగమించడంతో ఆ వర్గాలకు బ్రెయిలీ లిపి ఒక అద్భుత వరంగా మారడంతో ప్రతి ఏట 04 జనవరిన ప్రపంచ మానవాళి "ప్రపంచ బ్రెయిలీ దినం" ఘనంగా నిర్వహిస్తున్నది. బ్రెయిలీ లిపిని కనుగొన్న అంధ



మేధావి "లూయిస్ బ్రెయిలీ" పుట్టిన రోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది.

### బ్రెయిలీ భాష అంటే ఏమిటి ?

అక్షరాలు, అంకెలు, లెక్కలు, సంగీత సంకేతాలు, శాస్త్రీయ సంకేతాలను సూచించడానికి పేపరుపై ఆరు చుక్కలతో రాసిన విలక్షణ లిపిని ఇతర అంధులు తమ చేతి స్పర్శతో చదువుకోగల ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష" అని పిలుస్తున్నాం. 19వ శతాబ్దంలో లూయిస్ బ్రెయిలీ తన 11వ ఏటనే ప్రారంభించిన బ్రెయిలీ లిపిని తొమ్మిదేళ్లు శ్రమించి ఒక నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగినా తను చనిపోయిన తర్వాత మాత్రమే ఈ లిపికి బహుళ ఆదరణ లభించడం ప్రారంభమైనది. పూర్తి, పాక్షిక అంధులకు అపురూప వరంగా నిలుస్తున్న బ్రెయిలీ లిపిని ఉపయోగించుకున్న అంధులు తమ విద్య, విజ్ఞానం, భావ ప్రకటన స్వేచ్ఛ, అభిప్రాయాల వితరణ, ఉద్యోగ ఉపాధులు, సామాజిక సమ్మిళిత అంశాల్లో ముందుకు సాగడం హర్షదాయకం. 04 జనవరి 1809న జన్మించిన లూయిస్ బ్రెయిలీ తన 3వ ఏట జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు దృష్టిని కోల్పోయినప్పటికీ పాఠశాల విద్యను చురుకుగా కొనసాగిస్తూనే అంధులకు ఉపయుక్తం అయ్యే విధంగా ప్రత్యేక లిపిని రూపొందించడం ప్రారంభించారు. అంధులు చదవడం, రాయడానికి ఉపయోగపడుతున్న బ్రెయిలీ లిపి నేటి అంధుల పాఠశాలల ఉపాధ్యాయులకు, అంధ విద్యార్థులకు, తల్లితండ్రులకు, సంరక్షకులకు, శాస్త్ర సాంకేతిక నిపుణులకు ఒక సవాళుగా నిలుస్తున్నది.

### బ్రెయిలీ ఒక లిపి మాత్రమే కాదు, అంధులకు చూపునిచ్చే అక్షర నేత్రం:

నేడు ప్రపంచవ్యాప్త అంధ వర్గాలకు అద్వితీయ వరంగా మారిన బ్రెయిలీ లిపి నేడు విశ్వవ్యాప్త విద్యాలయాల్లో బోధనలకు ఉపయోగపడడం, వారి అభ్యున్నతికి బాటలు వేయడం, అంధుల చీకటి బతుకుల్లో వెలుగులు నింపడం జరుగుతోంది. లూయిస్ బ్రెయిలీ కనుగొన్న ఈ ప్రత్యేక లిపిని "బ్రెయిలీ భాష లేదా లిపి"గా పిలుచుకోవడం సముచితంగానే కాకుండా బ్రెయిలీ చేసిన కృషికి విలక్షణ గుర్తింపుగా నిలుస్తున్నది. బ్రెయిలీ లిపిని ఆసరాగా చేసుకొని అంధులు పేదరికంలోంచి బయట పడడం, సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయడం, మానవ హక్కులను అనుభవించడం, మేధావులుగా నిలవడం, ఉద్యోగ ఉపాధులు పొందడం నిరంతరం కొనసాగాలని కోరుకుందాం. 2026 ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ ఇతివృత్తంగా "అంధులు, దృష్టిదోషం ఉన్న అభాగ్యులను అక్కున చేర్చుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

అంధుల సాధికారతకు పెద్ద పేట వేస్తూ బ్రెయిలీ లిపి చుక్కలతో వారి ముఖాల్లో ఆనంద భాష్పాలను దర్శిద్దాం. బ్రెయిలీ జీవితం అంధులకే కాకుండా చూపుగల మనందరికి కూడా దారి దీపం కావాలి, మనకు నిత్య ప్రేరణగా నిలవాలి.

**ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# మానవ మనస్సు అంతర్భాగం: హిప్నాటిజం శాస్త్రీయ ప్రయాణం

## మనో విజ్ఞానంలో కీలక అధ్యాయం: హిప్నాటిజం జనవరి 4... ప్రపంచ హిప్నాటిజం దినోత్సవం

ప్రపంచ వ్యాప్తంగా మానవ మనస్సు శక్తిపై శాస్త్రీయ అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జనవరి 4న ప్రపంచ హిప్నాటిజం దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మనిషి ఆలోచనలు, భావాలు, ప్రవర్తనల వెనుక పనిచేసే అవచేతన శక్తిని గుర్తించి, దాన్ని సానుకూల మార్పులకు వినియోగించుకోవచ్చనే భావనను సమాజానికి చేర వేయడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం. సాధారణంగా హిప్నాటిజం అంటే మాయాజాలం, వశీకరణ, లేదా వేదికలపై చేసే వినోద కార్యక్రమాలుగా ప్రజల్లో అపోహలు ఉన్నాయి. అయితే ఆధునిక మానసిక శాస్త్రం స్పష్టంగా నిర్ధారించిన వాస్తవం ఏమిటంటే—హిప్నాటిజం అనేది పూర్తిగా శాస్త్రీయమైన మానసిక స్థితి, ఇందులో వ్యక్తి అప్రమత్తంగానే ఉండి, అత్యంత ఏకాగ్రతతో తన అవచేతన మనస్సుపై దృష్టి కేంద్రీకరిస్తాడు.


హిప్నాటిజం చరిత్రను వెనక్కి తిరిగి చూస్తే, ఇది ఆధునిక కాలానికి చెందిన ప్రక్రియ మాత్రమే కాదని తెలుస్తుంది. భారతీయ యోగ, ధ్యాన సంప్రదాయాల్లో కనిపించే ధారణ, ధ్యానం, సమాధి వంటి భావనలు హిప్నాటిక్ స్థితికి సమీపంగా ఉంటాయి. ఉపనిషత్తులు, యోగసూత్రాలు మనస్సు నియంత్రణ ద్వారా శరీర–మనో సమతుల్యత సాధించవచ్చని పేర్కొన్నాయి. ప్రాచీన ఈజిప్టు నాగరికతలో దేవాలయాల్లో 'స్లీప్ టెంపుల్స్' అనే విధానం ద్వారా మానసిక, శారీరక సమస్యలకు చికిత్స చేసినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. గ్రీకు వైద్యుడు హిపోక్రటీస్ కూడా మనస్సు ఆరోగ్యం శరీర ఆరోగ్యానికి కీలకమని వివరించాడు. ఆధునిక హిప్నాటిజానికి పునాది వేసినవారిగా 18వ శతాబ్దానికి చెందిన ఫ్రాంజ్ ఆంటన్ మెస్మర్ పేరు ప్రాధాన్యంగా చెప్పుకోవాలి. ఆయన ప్రతిపాదించిన 'మెస్మరిజం' సిద్ధాంతం తొలుత వివాదాస్పదమైనప్పటికీ, తదుపరి కాలంలో శాస్త్రీయ పరిశోధనలకు దారి చూపింది.

19వ శతాబ్దం చివరి నాటికి హిప్నాటిజం వైద్య, మానసిక శాస్త్ర రంగాల్లో అధ్యయన అంశంగా మారింది. సిగ్మండ్ ఫ్రాయిడ్ తన ప్రారంభ దశలో హిప్నాసిస్‌ను ఉపయోగించి మానవ అవచేతనాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేశాడు. తరువాత కాలంలో క్లినికల్ సైకాలజీ, న్యూరోసైన్స్ రంగాల్లో జరిగిన పరిశోధనలు హిప్నాటిక్ స్థితిలో మెదడులో జరిగే మార్పులను స్పష్టంగా నిరూపించాయి. మెదడు తరంగాల్లో ఆల్ఫా, థీటా తరంగాలు పెరగడం, ఒత్తిడి హార్మోన్లు తగ్గడం వంటి అంశాలు ప్రయోగాల ద్వారా వెల్లడయ్యాయి. అమెరికన్ సైకాలజికల్ అసోసియేషన్ ప్రకారం, సాధారణ జనాభాలో సుమారు 10 నుంచి 15 శాతం మంది హిప్నాటిజానికి అత్యంత స్పందన చూపిస్తే, 60 నుంచి 70 శాతం మంది మోస్తరు స్థాయిలో స్పందిస్తారు.

ఆధునిక వైద్యరంగంలో హిప్నాటిజం ఒక సహాయక చికిత్సా పద్ధతిగా గుర్తింపు పొందింది. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన అనేక అధ్యయనాలు దీర్ఘకాలిక నొప్పి నియంత్రణలో హిప్నోథెరపీ 30 నుంచి 50 శాతం వరకు ఉపశమనాన్ని ఇస్తుందని సూచిస్తున్నాయి. పొగత్రాగడం మానేయడంలో, బరువు నియంత్రణలో, ఆందోళన రుగ్మతలు, భయాలు, నిద్రలేమి వంటి సమస్యల్లో హిప్నాటిజం ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కొన్ని యూరోపియన్ దేశాల్లో దంత చికిత్సల సమయంలో నొప్పి నివారణకు హిప్నాటిక్ పద్ధతులు వినియోగిస్తున్నారు. అమెరికాలో ప్రతి సంవత్సరం వేలాది మంది లైసెన్స్ పొందిన హిప్నోథెరపిస్టుల ద్వారా చికిత్స పొందుతున్నారు.

ప్రపంచ హిప్నాటిజం దినోత్సవం సందర్భంగా ప్రధానంగా చెప్పాల్సిన అంశం—హిప్నాటిజం ద్వారా వ్యక్తి తన నియంత్రణ కోల్పోతాడన్న భ్రమ పూర్తిగా తప్పు. హిప్నాటిక్ స్థితిలో ఉన్న వ్యక్తి తన విలువలకు, నైతికతకు విరుద్ధమైన పనులు చేయడు. ఇది బలవంతపు ప్రక్రియ కాదు; పరస్పర సహకారంపై ఆధారపడిన మానసిక విధానం. హిప్నోటిస్ట్ సూచనలు ఇస్తాడు కానీ వాటిని అంగీకరించాలా వద్దా అన్న నిర్ణయం వ్యక్తిదే. అందుకే శాస్త్రీయ హిప్నాటిజాన్ని వినోద ప్రదర్శనలతో సమానంగా చూడటం తగదు.

ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. మానసిక ఆరోగ్య నిపుణులు హిప్నాటిజం ఉపయోగాలు, పరిమితులు, నైతిక ప్రమాణాలపై ప్రజలకు వివరిస్తారు. ముఖ్యంగా ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యల నేపథ్యంలో అవచేతన శక్తిని సానుకూలంగా వినియోగించుకోవడం ఎంత అవసరమో ఈ దినోత్సవం గుర్తు చేస్తుంది.




భారతదేశంలో హిప్నాటిజంపై ఆసక్తి క్రమంగా పెరుగుతున్నా, సరైన నియంత్రణ, శాస్త్రీయ అవగాహన లోపిస్తున్నాయి. అర్హత లేని వ్యక్తులు చేసే ప్రదర్శనలు హిప్నాటిజంపై అపోహలను మరింత బలపరుస్తున్నాయి. అందుకే హిప్నాటిజాన్ని వైద్య, మానసిక చికిత్సల కోసం వినియోగించేటప్పుడు శిక్షణ పొందిన, లైసెన్స్ ఉన్న నిపుణుల సేవలు తీసుకోవడం అత్యవసరం. ప్రభుత్వం, వైద్య మండళ్లు ఈ రంగంపై స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

మొత్తంగా ప్రపంచ హిప్నాటిజం దినోత్సవం మనిషి అంతర్గత శక్తిని గుర్తు చేసే ఒక ఆలోచనాత్మక సందర్భం. మనస్సు అనేది కేవలం ఆలోచనల సమాహారం కాదు, అపార సామర్థ్యాల నిలయం. ఆ సామర్థ్యాన్ని భయం లేకుండా, అపోహలు తొలగించి, శాస్త్రీయ దృష్టితో వినియోగించుకుంటే వ్యక్తిగత ఆరోగ్యం మెరుగుపడుతుంది, సమాజం మానసికంగా మరింత బలపడుతుంది. అవచేతనాన్ని అర్థం చేసుకోవడం ద్వారా స్వీయ అవగాహనకు దారి తీసే ఈ ప్రయాణానికి ప్రపంచ హిప్నాటిజం దినోత్సవం ఒక ప్రేరణగా నిలుస్తోంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

## సిద్దులూరు గంగ్యాడ బస్సును పునరుద్ధరించాలి



**వికారాబాద్, జనవరి 3(నినాదం):** జిల్లా పరిధిలోని సిద్దులూరు, గంగ్యాడ మీదుగా నడిపిన బస్సును పునరుద్ధరించాలని కోరుతూ గంగ్యాడ సర్పంచ్ మల్లేశం, నారేగూడ సర్పంచ్ దీపికా దశరథ్, పూలపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మి, సిద్దులూరు సర్పంచ్ శ్రీనివాస్, పులుసుమామిడి సర్పంచ్ మహిపాల్ రెడ్డిలు శనివారం వికారాబాద్ బస్ డిపో మేనేజర్ నమ్రత కలిసిన బస్సును పునరుద్దరించాలని వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రం వికారాబాద్ నుండి సిద్దులూర్ వయా గంగ్యాడ బస్సు సర్వీసులను గతంలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు బస్సు సౌకర్యం ఉండేదని అలాగే ఇప్పుడు కూడా సర్వీస్ను కొనసాగించాలని కోరడం జరిగింది. బస్సు సౌకర్యం లేక ఈ రూట్లో ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది. దీనిపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి తొందర్లోనే బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికులు బస్సు సౌకర్యం ఉపయోగించుకోవాలని బస్సులో ప్రయాణించాలని కోరారు.

## బొంతు శ్రీదేవి యాదవ్‌కు శుభాకాంక్షలు



**కాప్రా, జనవరి 3 (నినాదం) :** స్టాండింగ్ కమిటీ మెంబర్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కుషాయిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల పోచయ్య గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసీ) నాగిళ్ల బాల్ రెడ్డి, మైలారం బాల్ నర్సింహ, రఘువేందర్ గౌడ్, అనుముల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, జనవరి 3 (నినాదం):** మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృషా?నగర్ కాలనీ రోడ్ రోడ్డు నెంబర్ 5కె లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, దేవ్ రాజ్, అంజయ్య గౌడ్, చారి, బాలయ్య గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కిష్టారెడ్డి, శ్రీనివాసులు, మాస్ల మణి, గణేష్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ సరస్వతీ సావిత్రి బాయి పూలె



**వికారాబాద్, జనవరి 3 (నినాదం):** మహిళల పట్ల కనీస మర్యాద లేని రోజుల్లో వారికి అండగా నిలిచి చదువు నేర్చుకుని మహిళలకు చదువు నేర్పిన కలుగయుగ సరస్వతీ సావిత్రీ బాయ్ పూలె నని వక్తలు కొనియాడారు. ఆమె జయంతి కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి నివాళ్ళు అర్పించారు. నేడు మహిళలలు అన్ని రంగాల్లో రాణించడానికి భీజం వేసింది సావిత్రీ బాయ్ పూలె నని కొనియాడారు. నాడు మహిళలకు చదువు అవసరం లేదని వారిని వంటింటికే పరిమితం చేసిన పురుషాధిక్య సమాజంలో వారిని ఎదురించి మహిళలకు విద్యాధానం చేసిన ఘనత ఆమెదని అన్నారు. సామాజిక వేత్త జ్యోతి రావు పూలె భార్య సావిత్రీ బాయ్ కి విద్యానేర్పి మహిళలకు నేర్పించడంలో వారు చేసిన త్యాగం అనిర్వచనీయమని అన్నారు. ఆమెను విద్యావంతులైన ప్రతి మహిళ పూజించాలని అన్నారు. ఈ కార్యమాల్లో నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఏడాదిలో... ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**జవహర్ నగర్, జనవరి 3 (నినాదం):** కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటే ఉంటానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప ఆధ్వర్యంలో శనివారం మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వారితో మల్లారెడ్డి మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలందరూ కొత్త సంవత్సరంలో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుని కోరుకుంటున్నానని తెలిపారు. జవహర్ నగర్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ నాయకులు తోడ్పడాలని, జవహర్ నగర్ లో ఉన్న పేదలను పార్టీ శ్రేణులు ఆదుకోవాలని అన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం



శ్రమించాలన్నారు. రాబోయేది బి ఆర్ఎస్ ప్రభుత్వమేమినని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సుధాకరాచారి, నాయకులు ప్రసాద్ గౌడ్, సిద్దులు



యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, బాలస్వామి, సతీష్ యాదవ్, మతిన్,వెంకటేష్, రమేష్ చారి, నర్సింహా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు గురుకుల క్రీడాకారులు ఎంపిక

**వికారాబాద్,జనవరి3(నినాదం):** వికారాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు క్రిడల్లో ప్రతిభను కనబరిచి అండర్ 17, 14 సాఫ్ట్ బాల్ క్రీడలకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రమాదేవి శనివారం తెలిపారు. ఈ సందరరేగా పిడి భాను, పిటి భాగ్యలను అభినందించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల అనంతగిరిపల్లి వికారాబాద్ లోని పాఠశాల విద్యార్థులు క్రీడలలో సత్తా చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాల విద్యార్థులు ఏదో ఒక క్రీడలలో పాల్గొని రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంపికై రాష్ట్రంలోనే ప్రభంజనం సృష్టిస్తున్నా రన్నారు. గత ఏడాది టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ షామీర్ పేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో దాంట్లో భాగంగానే టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ అనంతగిరిపల్లి బాలుర పాఠశాల నుండి అండర్ 17 సాఫ్ట్బాల్‌లో ఎస్ మోహన్ సాయి బి అరుణ్ కుమార్, ఎం పవన్ బి మనోజ్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, అండర్ 17 బేస్బాల్ రాష్ట్రస్థాయికి బి పవన్, సి శ్యాంప్రసాద్ ఆర్ చరణ్ బి మణికంఠ ఎంపికయ్యారు.అండర్ 14 బేస్ బాల్ విభాగంలో కె అఖిల్, కె శివ, జె నితిన్ రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ ఈ సొసైటీలో ప్రత్యేకంగా అంతగిరిపల్లి పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వనరులను అందిస్తున్నామని విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనే



ఆగిపోకుండా జాతీయ స్థాయిలో రాణించడం కోసం దాంతో పాటుగా అంతర్జాతీయ స్థాయికి వెళ్లేందుకు మా వంతు కృషిగా కావాల్సిన సహాయ సహకారాలు వనరులను అందించడానికి మా శాయ శక్తుల కృషి చేస్తామని అన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమని క్రీడల వలన శారీరక దారుడమే కాకుండా ఆరోగ్యం మానసిక ఆరోగ్యం, పేరు ప్రతిష్టలు లభిస్తాయని క్రీడలకే వన్నె తెచ్చే విధంగా పాఠశాలలో ఉన్న పీఈటీ భాను పిటి భాగ్య నిరంతరం కృషి చేస్తున్నారని వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహించుటకు వారికి కావలసిన బహుమతి ప్రధానోత్సవాల నిర్వహిస్తామని అన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆదర్శ ప్రాయురాలు

### కాంగ్రెస్ పార్టీ యువనేత బొంగునూరు కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం) :** భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే సంఘసంస్కర్తగా చేసిన ఆమె సేవలు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ యువ నేత బొంగునూరు కిషోర్ రెడ్డి తెలిపారు. సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల ఆర్టీసీ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు బొంగులూరు కిషోర్ రెడ్డి స్థానిక నేతలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై డిపో ముందు ఏర్పాటుచేసిన పూలే, సావిత్రి భాయ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా మహనీయురాలు సావిత్రి భాయ్ పూలే మహిళాభ్యుదయానికి, విద్యాభివృద్ధికి ఆమె అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు తీసుకు పోదాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, డిపో బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రీజనల్ సెక్రెటరీ మాచిని క్రిష?, డిపో అధ్యక్షులు కోల రాజు, సెక్రెటరీ ముద్దం మహేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, మహిళా నాయకులు గీతా, కవిత, ఉమాదేవి, రాజేశ్వరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లేబర్‌కార్డుల నమోదు

**అల్వాల్, జనవరి 3 (నినాదం):** అల్వాల్ సర్కిల్ ఓల్డ్ ఆల్వాల్‌లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఎన్జీవో అంకిత ఆధ్వర్యంలో నూతన లేబర్ కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ లేబర్ కార్డు అనేది అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రభుత్వం అందించే గుర్తింపు కార్డు దీని ద్వారా వైద్యము ,బీమా ,పిల్లలవిద్య ,పెళ్లి మరణము మరియు ఇంటి నిర్మాణం వంటి వివిధ సంక్షేమ పథకాల కింద ఆర్థిక సహాయము సామాజిక భద్రత పింఛన్ వంటి ప్రయోజనాలు పొందవచ్చు ఇది కార్మికుల భద్రత అభివృద్ధికి తోడ్పడుతుందని పేద ప్రజలకు చాలా ఉపయోగకరం గా ఉంటుందని తెలిపారు. కార్డు అప్లై చేసుకున్న సంవత్సరం తర్వాత నుండి ఇది అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కార్మికులకు గుర్తింపు కార్డులకు తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ వర్కర్స్, ఎలక్ట్రీషన్, పెయింటర్స్, కార్పెంటర్ ,వెల్డింగ్ వర్కర్స్, ప్లంబర్ ,ఇటుక పనివారు, పునాది తీసేవారు ఈ కార్డుకు అర్హులు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఇంట్లో ఆడపిల్లలు పుడితే ఇద్దరు ఆడ పిల్లలకు ఒక్కరికి 30 వేలు చొప్పున ఇస్తారని తెలిపారు.అలాగే సహజ మరణానికి 2 లక్షల రూపాయలు, ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఇస్తారని తెలిపారు. ఈ కార్డు హోల్డర్స్ కు



సంవత్సరము తరువాత ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్డు వాలిడిటీ 5 సంవత్సరాల పాటు ఉంటుందని తర్వాత మళ్ళీ రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్డు అప్లై చేసుకోవడానికి రేషన్ కార్డు,ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలు, 2 పాస్ పోర్టు ఫోటోలు అవసరం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ కోఆర్డినేటర్ కె.బ్రహ్మం,బాలరాజు, జాజుల బాలయ్య, సుదర్శన్,యాదగిరి గౌడ్, సాజిద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ అభినందనలు

**కాప్రా, జనవరి 3 (నినాదం) :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపిన నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల గురించి, గత 8 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతం గురించి చర్చించడం జరిగింది. రాధిక గుప్తా సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు.



## ఎమ్మెల్యేను కలిసిన నార్ల సురేష్



**అల్వాల్, జనవరి 3 (నినాదం):** నూతన సంవత్సర సందరరేగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సామాజిక సేవకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత సనియర్ నాయకులు నార్ల సురేష్ మచ్చ బొల్లారం డివిజన్లోని టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్ల సురేష్ మాట్లాడుతూ మీ ఆదేశాల మేరకు పేదల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని మౌలిక వసతుల సమస్యలు మీ ద్వారా తొలగిపోతున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యేకు నార్ల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దప్పురాజు, సులోచన, శ్రీనివాస్, సరిత, రమేష్, వర్ష, శారద, నరసమ్మ, శోభ, విజయ్ వీరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సంపేటను అభివృద్ధి చేసిన నాయకుడిపై దుష్ప్రచారం తగదు

**నల్లబెల్లి, జనవరి 3 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం నర్సంపేట మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే నర్సంపేట నియోజకవర్గంలో విధ్వంసం సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న తీరును నియోజకవర్గ ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నర్సంపేట నుంచి శాసనసభ్యుడిగా ఎన్నికై నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి అటువంటి నాయకుడిని ఖబర్దార్ అంటూ హెచ్చరించే స్థాయి ఎవరికి లేదని స్పష్టం చేశారు. రేపు ఓట్లు వేసి అధికారంలోకి తీసుకొస్తే సామాన్య ప్రజలను కూడా ఇబ్బందులకు గురి చేసే అరాచక పాలనకు తెరలేపే ప్రమాదం ఉందని ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులు తీసుకొచ్చి నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత పెద్ది సుదర్శన్ రెడ్డి దేనని పేర్కొన్నారు. విద్య, వైద్య, సాగు, తాగునీరు వంటి రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పాకాల, రంగయ్య, మాదన్నపేట చెరువులకు గోదావరి జలాలు తీసుకొచ్చి దశాబ్దాల నాటి కలను సాకారం చేశారని గుర్తు చేశారు.నర్సంపేట పట్టణ అభివృద్ధికి 42 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులు తెచ్చి, సెంట్రల్ లైటింగ్ పనులు, అంతర్గత బిటి రోడ్ల నిర్మాణం, మోడల్ వెజిటేబుల్ మార్కెట్, మినీ స్టేడియం, పకృతి వనం వంటి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. పట్టణ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి ఐదు లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకుల నిర్మాణం చేశారని చెప్పారు. అశోక్ నగర్ గ్రామానికి సైనిక్ స్కూల్ తీసుకురావడంలోనూ కీలక



పాత్ర పోషించారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి నయాపైసా నిధులు తీసుకురాని వారు నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని బిఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ప్రస్తుతంజరుగుతున్న అనేక అభివృద్ధి పనులు కూడా పెద్ది సుదర్శన్ రెడ్డి, తీసుకొచ్చిన నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయాన్ని జీరి?ంచుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాశలో వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్, పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇదేనా బంగారు తెలంగాణ

### బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కవిత ఫైర్

**నూతనకల్,జనవరి 3 (నినాదం):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో రాష్ట్రంలోని సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హాయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని,ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. శనివారం మండల పర్యటనలో జాగృతి జనం బాటలో భాగంగా బస్టాండ్ చౌరస్తాలో సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన విద్య వైద్యంకు సరైన సదుపాయాలు లేక ప్రభుత్వం పాఠశాలకు పోయే విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని సర్కార్ దావఖానాలో వైద్యం తీవ్ర నిర్లక్ష్యం ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మండల కేంద్రం బస్టాండ్ లేకపోవడంతో రోడ్డు మీదనే దూరప్రాంతకు పోయే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కనీస మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడం చాలా బాధాకరమని పాలకులు



పట్టింపు లేకపోవడంతో మండల హెడ్ క్వార్టర్‌లోని ఇలాంటి సమస్యలు ఉంటే గ్రామాల పరిస్థితులు ఏ మాదిరిగా ఉంటుందో అర్థం చేసుకోచ్చని దుయ్యబట్టారు.ఈనాటి కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి, రాష్ట్ర ముఖ్య నాయకుడు ఇస్మాయిల్,దుగ్యాల రవీందర్రావు, మహేష్, చిరంజీవి,అంజిరెడ్డి, యాదగిరి, యాకయ్య పాల్గొన్నారు.

## సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

**చింతపల్లి, జనవరి 3 (నినాదం):** ఆధునిక విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన గొప్ప ఉద్యమ కారిణి సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని తీదేడు గ్రామంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలలో శనివారం నిర్వహించిన సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆమె పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా శుభాకాంక్షలు తెలిపారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు.కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అన్నారు.సావిత్రి భాయ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్క మహిళా ఉపాధ్యాయినిలు కృషి చేయాలన్నారు. ఈ సందరరేగా సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డిని పాఠశాల బృందం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ మొరుపోజు రాజేశ్వరి,జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు గడ్డం సురెందర్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య,గ్రామ వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి,మాదగోని కృష? గౌడ్,దాసరి కలమ్మ ముత్తయ్య,రెడ్డి





పద్మ పరమేష్ ముదిరాజ్,గ్రామ పెద్దలు ఉలుపాల శేఖర్ రెడ్డి,మర్రు రామారావు,సిమర్ల శ్రీను యాదవ్,దాసరి తిరుపతయ్య యాదవ్,ఇడమోని శ్రీను యాదవ్,పంబలి చెన్నయ్య,వీరమల్ల వెంకటయ్య,మొరుపోజు రాజు,మాదగోని మోహన్ గౌడ్,ఉడుత యాదగిరి,ఉపాధ్యాయులు సి.హెచ్ పద్మ,వై శ్రీరాములు, జి.దేవ కుమార్,పి.శ్రీరాములు, పి.వాసుదేవరెడ్డి, ఈ.విష్ణుకాంత, యల్.రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,లింగయ్య, సుఫియా బేగం,హారిక తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు

## సావిత్రిబాయి పూలే



**మిర్యాలగూడ జనవరి 3 (నినాదం):** భారతదేశ గొప్ప సంఘసంస్కర్త మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని సాకేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ నరేందర్ రెడ్డి హనుమంత రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మిర్యాలగూడలోని సాకేత బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఉదయ మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలను రూపుమాపడానికి బాలిక విద్యకి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్తని అన్నారు. కార్యక్రమంలో మరో గ్రంథాలయ ఉద్యమ నేత కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ పూణేలో మొట్టమొదటిసారిగా బాలిక పాఠశాల స్థాపించి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని ఎన్నో అవమానాలను భరించి సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతల ను రూపుమాపడానికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో కేఎల్ఎన్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ కళాశాల అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### వినూత్న ఆలోచనకు

## త్రిపురవరం యువత శ్రీకారం





**కోదాడ/నినాదం:** అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామ శివారులోని రోడ్డు మలుపుల్లో ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తమ సొంత ఖర్చులతో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వాహనదారులు మలుపుల వద్ద జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. యువత చేసిన మంచి కార్యక్రమాన్ని గ్రామస్తులతో పాటు వాహనదారులు అభినందిస్తున్నారు.

## హెల్మెట్ ధరించని వారికి పెట్రోలు పోయొద్దు

### • బంకు యజమానులకు డీఎస్పీ సూచన

**చింతపల్లి, జనవరి 3 (నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పెట్రోల్ బంకుల యాజమాన్యం కూడా మానవతా దృక్పథంతో పోలీస్ శాఖకు సహకరించాలని దేవరకొండ డిఎస్పి ఎం. శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శనివారం మండలంలోని అన్ని బంకుల



యాజమాన్యం, మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించని ఎడల పెట్రోలు పోయరాదని చెప్పారు. హెల్మెట్ ధరించినట్లయితే ప్రాణాపాయం తగ్గే పరిస్థితులు ఉంటాయని ఆయన అన్నారు. ఏది ఏమైనా ప్రమాదాల నివారణ కోసం హెల్మెట్ ఒక రక్షణ కవచంలా ఉంటుందని విషయాన్ని గుర్తించి హెల్మెట్ లేని వారికి పెట్రోల్ పోయరాదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ముత్యాల రామ్మూర్తి, మండలంలోని వివిధ బంకుల యాజమాన్యం, మేనేజర్లు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
4 జనవరి
2026


# గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**
**4 లక్షల 17 వేల 175 రూపాయల పంచాయతీ నిధులు సొంత అవసరాలకు వాడకం**

**సుల్తానాబాద్, జనవరి3(నినాదం):** గ్రామ పంచాయతీ నిధులు పన్ను దుర్వినియోగం చేసి నందుకు సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కే. శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శ నివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 6 లక్షల 31 వేల 57 రూపాయల ఇంటి పన్ను వసూలు చేసి కేవలం 3 లక్షల 87 వేల 382 రూపాయలు మాత్రమే ఎస్. టి.ఓ లో దాఖలు చేశారని , మిగిలిన 2 లక్షల 43 వేల 675 రూపాయలు దుర్వినియోగం చేశారని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివా స్ పై నవం బర్ 6న జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో విచారణ నిర్వహించగా 10 రోజు లలో పెండింగ్ ఇంటి పన్ను చెల్లిస్తానని హామీ ఇ వ్వడం జరిగిందని అన్నారు. ఈ అంశంపై సుల్తా నాబాద్ మండల పంచాయతీ అధికారి విచారణ నిర్వహించగా మల్టీ పర్పస్ వర్కర్ల జీతాల చెల్లిం పు కోసం 2 లక్షల 56 వేల 500 రూపాయలు వ సూలు చేసి 2 లక్షల 18 వేలు మాత్రమే చెల్లించా రని , ఇక్కడ మరో 38 వేల 500 రూపాయల డ బ్బులు దుర్వినియోగం చేసినట్లు గుర్తించామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస ఇంటి పన్ను డబ్బులు 2 లక్షల 43 వేల 675 రూపాయ లు, మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలలో 38 వేల 500 రూపాయలు, టి-ఎస్ బీ పాస్ ఖాతా నుంచి మరో లక్ష 35 వేల రూపాయలు దాన్నితిరస్కరించి మొ త్తం 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబంధ నలకు విరుద్ధంగా వాడుకున్నట్లుతేలిందని పేర్కొ న్నారు. 4 లక్షల 17 వేల 175 రూపాయలు నిబం ధనలకు విరుద్ధంగా వినియోగించిన పంచాయతీ కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేస్తూ, విచారణ ముగిసే వరకు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి

**కార్పొరేషన్ ప్రెసిడెంట్ బొంతల రాజేష్**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 03(నినాదం):** మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పట్టుదలతో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక భవానీ గార్డెన్స్ లో కార్పొరేషన్ పరిధిలోని 14,15,16,17,18,19,20 డివిజన్ నాయకులతో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి పార్టీ పక్షాన తీసుకునే నిర్ణయాలు , డివిజన్ పరిధిలో పార్టీ పటిష్ఠతకు చేపట్టాల్సిన చర్యలను గురించి వివరించి కార్యకర్తల అభిప్రాయాలు సేకరించారు. ప్రతి డివిజన్ నుండి పోటీ చేసే ఆశావాహులు, డివిజన్, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలిపారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యవహరించాల్సిన తీరు వ్యూహాల పై క్యాడర్, లీడర్స్ కి దిశా నిర్దేశం చేశారు. యైటింక్లయిన్ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మాజీ కార్పొరేటర్ ముస్తఫా,గట్ల రమేష్, కల్వల లింగస్వామి పాతిపల్లి ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, మాజీ కార్పొరేటర్లు శంకర్ నాయక్,సాగంటి శంకర్, మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, మోతుకు అవినాష్, మార్క రాజు,తిరుపతి రెడ్డి, దేవనపెల్లి చక్రపాణి, ఆకుల రాజిరెడిలతో పాటు కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్**
**ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు**



**సుల్తానాబాద్, జనవరి 03(నినాదం):** సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం అని కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ కొనియా డారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శని వారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులు అర్పించారు. అనంతరంకళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసు కొని, సమ సమాజ నిర్మాణంలో భాగ స్వాములు కావాలని కోరారు. శ్రీవాణి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ, మ హిళల కోసం పాఠశాలలు స్థాపించి వారిని విద్యా వంతులుగా చేసిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలన పరంగా గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోవాలి

**పద్మశాలి సంఘం**
**జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 03(నినాదం):** నూతనంగా కొలువుదీరిన గ్రామ పంచాయతీ పాలక వర్గం అభివృద్ధి, పాలనపరంగా గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలుపుకునేలా ముందుకు సాగాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య అన్నారు. శనివారం కమాన్పూర్ మండలం రొంపికుంట గ్రామం పద్మశాలి భవనంలో మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కుందారపు బాపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఉమ్మడి కమాన్పూర్ (కమాన్పూర్, రామగిరి) మండలాల పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను అభినందిస్తూ ప్రశంస పత్రాలు, జ్ఞాపికను అందజేసి పూలమాలతో సత్కారించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, గ్రామ అభివృద్ధికి పనిచేస్తూ, రాబోయే కాలంలో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. వీరి స్ఫూర్తితో పద్మశాలిలంతా గ్రామస్థాయి నుండి చైతన్యవంతులై తమ హక్కులను సాధించుకోవడానికి, రాజకీయంగా ఎదిగి, సమాజంలో గుర్తింపు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, మాజీసర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, యైటింక్లయిన్ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, రొంపికుంట అధ్యక్షులు కూచన మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ గౌరవ అధ్యక్షులు మండల సత్యనారాయణ, అధ్యక్షులు చిప్ప రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్, పోపా జిల్లా అధ్యక్షులు మాటేటి శంకర్, ఉపాధ్యక్షులు మోర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్**




**గోదావరిఖని, జనవరి 03(నినాదం):** సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా యాజమాన్యం ముందుకు సాగుతుందని రామగుండం రీజియన్-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు. స్థానిక తిలక్ నగర్ లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంతో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ వృత్తి శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సింగరేణి యాజమాన్యం కృషి చేస్తోందని అన్నారు. ఉచితంగా వివిధ వృత్తి శిక్షణ తరగతులను అందిస్తూ అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా ఎం.ఎస్.ఎం.ఇ సౌజన్యంతో సింగరేణి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, కంప్యూటర్ గ్రాఫిక్స్ డిజైనింగ్ కోర్సులలో ఫ్రీ ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. 45 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఉద్యోగాలు సాధించి ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎంఎస్ఎంఇ దశరథం, ఎన్.జి.ఓ మస్తాన్ ఖాన్, ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్, వి.టి.సి మేనేజర్ పి.మాధవ రెడ్డి, మురళి కృష్ణ, యస్.డి.సి ఇంచార్జ్, సీనియర్ పిఏ లు శ్రావణ్ కుమార్, సిబ్బంది శేషు, రవీందర్రెడ్డి, ట్రైనర్స్ శ్రీనివాస్, హాజిమలన్ ఖాన్, టెక్నీషియన్ యాకుబ్ అధికారులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కందుల సంధ్యారాణి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**గోదావరిఖని, జనవరి 3 (నినాదం):** కుక్కలగూడూరు గ్రామంలో పురిగరి క్షత్రియ పెరిక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై, నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కందుల సంధ్యారాణి కమిటీ సభ్యులను ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, పెరిక సంఘం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కుక్కలగూడూరు గ్రామ సర్పంచ్ దేవమ్మ-బాపన్న, గోపు రామన్న, బోడకుంటి తిరుపతి, మేడం తిరుపతి, నల్లమల సాగర్, చెల్లె శీను, కందుల శీను, బోడకుంటి సత్తయ్య, బియ్యాల విటల్, పోతురాజుల శంకరయ్య, పత్తిపాక సుధాకర్, మేడం బాపు, ముద్దసాని సతీష్, బడుగు తిరుపతి, పతిపాక శంకరయ్య, నలిమల మల్లేష్, చెల్లె సత్తయ్య, మేడం సాయన్న తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన ఏ ఆర్ కన్వర్షన్ బెటాలియన్ కానిస్టేబుల్

**మర్యాద పూర్వకంగా కలిసిన AR కాన్వర్షన్‌పై వచ్చిన బెటాలియన్ కానిస్టేబుల్స్**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 03.(నినాదం):** 2013 బ్యాచ్‌కు చెందిన 7వ బెటాలియన్ తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్స్ నిర్మల్ జిల్లాకు AR కాన్వర్షన్‌పై నియామకం పొందిన సందర్భంగా, వారు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా నియామకం పొందిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ....పోలీస్ విభాగంలో క్రమశిక్షణ, విధి నిబద్ధత, అంకితభావం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, చట్ట పరిరక్షణ, శాంతి భద్రతల నిర్వహణలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, బందోబస్తు విధులు, ప్రత్యేక ఆపరేషన్లు, ప్రజా భద్రతకు సంబంధించిన విధుల్లో పూర్తి నైపుణ్యం, సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచే విధంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని తెలియ జేశారు.

## వృత్తి శిక్షణ కోర్సుల దరఖాస్తులకు ఆహ్వానం

**ఏరియా అధికార ప్రతినిధి అరవింద్ రావు**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 03(నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 డివిజన్ పరిధిలోని సేవాసమితి ఆధ్వర్యంలో యాజమాన్యం నిర్వహించతలపెట్టిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఫొటో షాప్, మల్టీమీడియా, జూట్ బ్యాగ్ ల కోర్సుల శిక్షణకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏజీ ఎం(పర్సనల్), ఏరియా అధికార ప్రతినిధి ఆరవింద్ రావు తెలిపారు. కోర్సుల శిక్షణకు సింగరేణి ఉద్యోగస్థుల కుటుంబ సభ్యులతో పాటు స్థానిక ఔత్సాహిక మహిళలు సైతం దరఖాస్తు చేసుకో వచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 9వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పరిసర ప్రాంత మహిళల ఆర్థికభివృద్ధికి సింగరేణి తోడ్పాటు

**సేవ సమితి ప్రెసిడెంట్ బండి వనజ**




**యైటింక్లయిన్ కాలనీ, జనవరి3 (నినాదం):** మహిళల ఆర్థికభివృద్ధికి సింగరేణి యాజమాన్యం తోడ్పాటునందిస్తోందని ఆర్జీ-2 ఏరియా సేవా సమితి ప్రెసిడెంట్ బండి వనజ వెంకటయ్య అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ వద్ద గల సేవా సమితి(వృత్తి శిక్షణ కేంద్రం)లో ఏర్పాటు చేసిన ఉచిత మగ్గం వర్క్, బ్యూటిషియన్ కోర్సులను ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వర్క్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కార్మిక కుటుంబల మహిళలకు, ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలకు, నిరుద్యోగ యువతులకు ఉచిత వృత్తి విద్యా కోర్సులను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా కృషి చేస్తోందని అన్నారు. యాజమాన్యం కల్పిస్తున్న ఉచిత కోర్సులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ మాలోత్ లీలావతి రాముడు, పర్సనల్ డివైపియం వేణుగోపాల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరెందర్ రెడ్డి, సేవా సమితి అనూష, బ్యూటిషియన్ శిక్షకురాలు కళావతి, మగ్గం శిక్షకురాలు మంద మంజుల రెడ్డిలతో పాటు సేవా సమితి సభ్యులు, అధిక సంఖ్యలో కార్మిక కుటుంబాల, ప్రభావిత, పరిసర ప్రాంత మహిళలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి జీఓ ప్రకారం ఇండ్ల పట్టాలిప్పించాలి

**ఓసీపీ-3 దుమ్ము దూళితో అరిగోస పడుతున్నాం**
**వెంకట్రావుపల్లి మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్**
**ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు వినతి పత్రం అందజేత**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 03(నినాదం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా విలీనమై 15వ డివిజన్ గా ఏర్పడిన వెంకట్రావుపల్లి గ్రామంలోని కేకే నగర్, కుమారస్వామి నగర్ లో దరఖాస్తూ చేసుకున్న అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి జీఓ. 76 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇప్పించాలని వెంకట్రావుపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ బత్తిని శ్రీనివాస్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, సమస్యల పై క్లుప్తంగా చర్చించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో మంథని నియోజకవర్గంలో గ్రామ పంచాయితీగా ఉండి నూతనంగా రామగుండం కార్పొరేషన్ లో విలీనమై 15వ డివిజన్ గా ఏర్పాటైన గ్రామంలోని కేకే నగర్, కుమారస్వామి నగర్ లో గతంలో 100కుటుంబాలకు పట్టాలు ఇచ్చిన మాదిరిగానే దరఖాస్తూ చేసుకున్న మిగితా 250 అర్హులైన ప్రతీ ఒక్క కుటుంబానికి జీఓ.76 ప్రకారం ఇండ్ల పట్టాలు ఇప్పించాలని కోరారు. కుమారస్వామి నగర్ లో నిర్మాణం పూర్తి చేసుకొని నీటి కనెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నటువంటి మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వాటర్ కు కనెక్షన్ ఇప్పించి, ఇంటింటికి నీరు సరఫరా అయ్యేలా కృషి చేయాలని, కేకే నగర్, కుమారస్వామి నగర్, షాపింగ్ కాంప్లెక్స్ లో మూడు హైమస్ లైటింగ్ టవర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొరకు ప్రతిపదనలు సిద్ధం చేయించాలని, మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని పేర్కొన్నారు. అలాగే గ్రామానికి అతిసమీపంలో ఉన్న ఓసీపీ-3 ప్రాజెక్టు నుండి వెలువడే దుమ్ముధూళితో నిత్యం అరిగోస పడుతున్నామని, గవర్నమెంట్ స్కూల్ పక్కనే ఉన్న బేస్ వర్క్ షాప్ లోని భారీ శబ్దాల వల్ల స్కూల్ పిల్లలతో పాటు గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి నివారణ చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, అలాగే గ్రామాన్ని అనుకుని ఉన్న సింగరేణి సంస్థకు చెందిన ఖాళీ స్థలాన్ని గ్రౌండ్ గా ఏర్పాటు చేయాలని కోరారు. సంబంధిత ప్రభుత్వ, సింగరేణి అధికారులకు ఆదేశాలు ఇచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో బండి వెంకట్రాజం గౌడ్, పోగుల వీరా రెడ్డి తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణకు మందులు పంపిణీ



**చింతపల్లి, జనవరి 3(నినాదం) :** మండల కేంద్రంలోని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలు, గొర్రెలకు నట్టల నివారణ కోసం శనివారం నిర్వహించిన మందుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవాల్లో నట్టల బెడద సర్వసాధారణమని జీవాల పెంపకం దారులు సకాలంలో వాటి నివారణ కోసం స్థానిక పశువద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. గ్రామంలో సుమారు 4,500 జీవాలకు నట్టల మందు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి భాను కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎల్.ఎస్. ఏ, గణేష్, గోపాల మిత్రలు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
04 జనవరి 2026
# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



# 'నో హెల్మెట్.. నో పెట్రోల్'తో రోడ్డు ప్రమాద నివారణ చర్యలు

**నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపాడుకుందాం**

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ ప్రతినిధి జనవరి 3 (నినాదం):** జాతీయ రో డ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగం గా జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడా ల నే ముఖ్య లక్ష్యంతో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహి స్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం మాసోత్సవా ల ప్రారంభ సందర్భంగా జిల్లా పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. మాట్లాడు తూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధ న ల ఉల్లంఘన వల్లే జరుగుతున్నా యని, ప్రజలలో అవగాహన పెం పొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, బస్సు స్టాండ్లు, ప్ర ధాన కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఆటో,లారి డ్రైవర్ లకు రోడ్డు భద్రతపై అవగా హన కార్యక్రమాలు, ర్యాలీలు, ఫ్లెక్సీ లు, బ్యానర్లు, పోస్టర్లు ద్వారా విస్తృ త ప్రచారం చేపడుతున్నట్లు వివ రించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి త లకు తీవ్ర గాయాలు తగిలి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేప థ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగా న్ని తప్పనిసరిగా అమలు చేయాల నే ఉద్దేశంతో " నో హెల్మెట్ %--% నో పెట్రోల్ " అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లోని అన్ని పెట్రోల్ బంక్ యజమా నులతో జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, ప్రతి ఒక్కరు సామాజి క బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపా డుటలో మీ వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహన దారులకే పెట్రోల్ అందించే విధానా న్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మరోసారి"రోడ్డు భ ద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - నిబంధనలు పాటిద్దాం, ప్రాణాలు కాపా డుకుందాం" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, అడిషనల్ ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య,ఎస్.బి సీఐ రాము,2టౌన్ సీఐ రాఘవ రావు, 1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డి. టి.ఆర్బి రిటైర్ సీఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**మహాదేవపూర్ జనవరి 3, (నినాదం):** దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం ఆమె ఎంతగానో కృషి చేశారని అన్నారు. భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాల ప్రారంభించి ఉపాధ్యాయురాలుగా జీవితం ప్రారంభించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు అబ్దుల్ గని, సమ్మయ్య ,సదాశివ్, సదానందం, శ్రీనివాస్, ప్రకాష్, శ్వేత, రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి తోపాటు పలువురు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, మంచినీటిపై అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలి

**కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి జనవరి 3(నినాదం):** నల్లగొండ జిల్లా కేంద్రం మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ శనివారం తెల్లవారుజా మున ఆకస్మిక తనిఖీ చే పట్టారు. నల్గొండ మునిసిపల్ వా ర్డులలో ఉదయమే ఆకస్మిక తనిఖీ లు చేపట్టడం ద్వారా పారిశు ధ్యం, తాగు నీటి సమస్యల గురించి ప్రజలతో మాటాడుతూ ఆరా తీశారు. నల్గొండ మున్సిపాలిటీలోని 28వార్డ్ శ్రీకృష్ణనగర్‌లో ఉదయపు తనిఖీలు చేపట్టిన స్థానికులతో ముఖాముఖి నిర్వ హించి పుర సేవల గురించి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ ద్వారా నిర్వహి స్తున్న పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. పారిశుధ్యం, మురికి కాలువల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని శానిటేషన్ సి బ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలతో పాటు ప్రధానంగా వ్యాపా రస్థులు ఇష్టానుసారంగా వీధుల్లో చె త్త చెదారం పోస్తే జరిమానాలు విధించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా మోతికుంట బండ్ పునరుత్తేజానికి చర్యలు చేపట్టాలన్నారు. అమృత్-2 కింద మోతికుంట బండ్ పునరుద్ధరణకు వేగవంతమైన చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. మున్సిపాలిటీలో చేపట్టే పారిశుధ్య పనులన వివరాలు ము న్సి పల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ వివరించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

### ప్రజల శాంతికి ఆటంకం కలిగిస్తే చర్యలు : ఎస్పీ



**నూతనకల్,జనవరి 3 (నినాదం):** మండల కేంద్రంలోని పోలీస్ ఠాణా ను జిల్లా ఎస్పీ నరసింహ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ ఠాణా రికార్డులను పరిశీలించి ఫిర్యాదులపై సరైన రీతిలో క్షుణ్ణంగా విచారణ జరిపి నిర్దిష్ట సమయంలో పరిష్కరిం చాలన్నారు. ప్రజల శాంతికి ఆటంకం కలిగించిన మద్యం తాగి వాహనాలు నడిపిన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధాన కుడల్లో ప్రయాణికుల భద్రతను ద ృష్టిలో ఉంచుకొని అసాంఘిక శక్తులు దాగి ఉండే ప్రదేశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమర్థవంతంగా విధులు నిర్వహిం చేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. వ ృత్తిపరమైన సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్క రిస్తానని భరోసా ఇచ్చారు. పెండింగ్ కేసులు ఏమైనా ఉంటే త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, నూతనకల్ ఎస్సై నాగరాజు,తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి






**కాటారం డిఎస్పి సూర్యనారాయణ**

**మహాదేవపూర్ జనవరి 3, (నినాదం):** రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. శనివారం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎం పి ఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని ఆయన తెలిపారు. మత్తు పానీయాలు సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే వ్యక్తికి లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించి అన్ని పేపర్లు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే 108 అంబులెన్స్ కు, పోలీసులకు సమాచారం అందించి బాధితులను ఆసుపత్రికి చేర్పించి వారి ప్రాణాలను నిలబెట్టితే ప్రభుత్వ పరంగా వారికి వచ్చే సేవలను అందిస్తామని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎవరు భయపడకూడదని సాక్షులుగా చేర్చుతారని ఆలోచించవద్దని ఎదుటివారి ప్రాణాలను కాపాడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు అందుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని లింకు ఫైల్స్ ను ఓపెన్ చేయకూడదని, ఓటీపీలు ఎవరికి తెలుపవద్దని ఒకవేళ తెలిసో తెలియక సైబర్ క్రైమ్ గురైతే 1930కు వెంటనే కాల్ చేస్తే తమ సహాయ సహకారాలు అందుతాయని వివరించారు. యువత రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల ఇతరులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం ఫ్రాడ్ క ఫుల్ స్టాప్ పోస్టర్లను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా భాను, సీఐ వెంకటేశ్వర్లు, మహదేవపూర్, కాళేశ్వరం, పలిమెల ఎస్సైలు పవన్ కుమార్, సాయి శశాంక్, తమాషా రెడ్డి, రమేష్, టీజీఎస్పీ ఆర్ ఐ శ్రీధర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ

**సర్పంచ్ కవిత దేవి నాయక్**



**నల్లబెల్లి, జనవరి 3 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడుచెక్కలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు దుస్తులు, బాలింతలకు బాలామ ృతం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయుక్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు దుస్తులు, బాలామ ృతాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత దేవు నాయుక్ మాట్లాడుతూ, గ్రామంలోని చిన్నారులు ఆరోగ్యంగా, పోషకాహారంతో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న సేవలు వారి భవిష్యత్తుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి బాలుడు చదువుతో పాటు ఆరోగ్యంగా ఎదగాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె అన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహారం పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానోఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొమరవెల్లి సరిత, గుగులోతు విజయ, ఆయాలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల గదుల నిర్మాణాలపై సమీక్ష**



**మహబూబాబాద్, జనవరి 3(నినాదం):** శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హన్మనాయక్, అన్ని మండలాల ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మరింత వేగంతో పూర్తి చేయాలని ఇప్పటికే వివిధ దశలలో ఉన్న నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేయుటకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మంజూరై ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కోని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక డ్వాక్రా గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం అందించుట కోసం ఎంపీడీవోలు, ఏపిఎంలు కృషిచేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది లబ్ధిదారుల వివరాల సేకరణలో స్పష్టమైన ఫోటోల అప్లోడింగ్ చేయాలని, ఐటీడీఏ కోట,పీఎంఈవైకు సంబంధించి గ్రామీణ,పట్టణ, ప్రాంతాల్లో వివరాలు సేకరించాలని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలు చేస్తున్నట్లు పేద అర్హులైన ప్రజలకు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలని అందుకోసం హౌసింగ్, రెవిన్యూ ,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు హౌసింగ్ డిఈ, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం,డిఈ రాజయ్య, పర్యవేక్షకులు దామోదర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్యాల మెగా వైద్య శిబిరం విజయవంతం



**మహబూబాబాద్ జనవరి 3 (నినాదం):** శనివారం రెడ్యాల గ్రామం లో బిగ్ టీవీ మరియు మమత హాస్పిటల్ వారి సౌజన్యంతో వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు విశేష స్పందనను పొందింది. ఈ ఆరోగ్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే క్యాంపు ప్రాంగణం రోగులతో కిటకిటలాడింది. ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలను ఉచితంగా అందించారు. అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజలకు అవసరమైన ఆరోగ్య సలహాలు అందిస్తూ సేవలందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బిగ్ టీవీ మరియు మమత హాస్పిటల్ యాజమాన్యానికి వివిధ గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని బిగ్ టీవీ ని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ జగదీష్ ,ఎస్ ఐ రవి కిరణ్,సర్పంచ్ లక్ష్మి, ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి,రాజవర్ధన్ రెడ్డి, ఇస్తారి,శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి విక్రమ్ వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,అధికారులు ,మమత హాస్పిటల్ సిఈఓ శ్రీ విద్యా పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జోనల్ కమిషనర్ చంద్రకళ**




**రాజేంద్రనగర్, జనవరి 3 (నినాదం):** శంషాబాద్ జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జోనల్ కమిషనర్ చంద్రకళ అన్నారు. శనివారం శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సుమన్ రావు, ఉన్నత అధికారుల పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్యం పైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చంద్రకళ మాట్లాడుతూ... శంషాబాద్ నాలుగు సర్కిల్, (ఆదిపట్ల బడంగ్పేట్ జల్పల్లి శంషాబాద్) ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను, బకాయి వసూళ్లను చేయాలని అధికారులకు నిర్దేశించారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను ను ఆన్లైన్ ద్వారా లేదా డిడి రూపంలో పూర్తి చేయవచ్చని ఆమె అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్లు, రెవెన్యూ, టాక్స్ ఇన్స్పెక్టర్లు బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**అల్వాల్, జనవరి 3(నినాదం):** తెలంగాణ జన సమితి మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో అల్వాల్ తెలంగాణ జన సమితి ఆఫీసు వద్ద సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే స్త్రీలకు చదువు లేని కాలంలో తను చదువు నేర్చుకొని వితంతువులైన బ్రాహ్మణ స్త్రీలకు మొదట చదువు నేర్పిన భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచి పోయింది. స్త్రీలందరికీ విద్య అవసరమని విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్య నేర్పించడం తోపాటు ఆరోజు సమాజంలో ఉన్న శ్రీ వివక్షతల మీద అంటరానితనం మీద వాళ్ల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి వితంతు వివాహాలను చేయడం ,బాలికల వివాహాలను అరికట్టడం, సమాజంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా సమానమని అప్పుడే సమాజంలో ఉన్న వివక్షత పోతుందని గట్టిగా నమ్మి పోరాడారని, తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్, నరసింహ చారి, సురేష్ కుమార్, మురళి, ప్రభునాథ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయమంటే అక్రమ అరెస్టులా.?

- రంగారెడ్డి జిల్లా ఏఐటిసియుసి కార్యదర్శి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్ జనవరి 3 (నినాదం):** ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయమంటే అక్రమ అరెస్టుల అని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలర్ దేవ్ పల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 12000/-లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఆటో డ్రైవర్లకు అమలు చేయలేదు. రాష్ట్రంలోని ఆటో మరియు రవాణా రంగా కార్మికులకు (డ్రైవర్స్) సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని అన్నారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాల న్నారు. ఆటో డ్రైవర్లకు 50 సంవత్సరాలు నిండిన వారందరికీ వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అంజి, మహేష్ యాదవ్, నిరంజన్, మాధవులు, రాజు, గోపాల్, రాజేష్, వెంకటేష్, సిద్ధులు, ఇతరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే



**కొడంగల్, జనవరి03(నినాదం):** బుడుగు బలహీనవర్గాల లోని మహిళల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే అని అంబేద్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా, కొడంగల్ లోని ఆయన నివాసం లో కాలనీలోని మహిళలతో కలిసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..

పురుషాధిపత్యం గల సమాజంలో ఆనాడు మహిళలు వంటింటి కుందేలుగా మిగిలిపోయి,చదువుకు దూరమై, అంధకారంలో జీవించారని, ఇలాంటి దురరే జీవితాలను వెలుగులోకి తీసుకురావాలనే ధ ృడ సంకల్పంతో, తన భర్త ప్రోత్సాహంతో పాఠశాల లను నెలకొల్పి,మహిళలకు చదువు నేర్పి మహిళలను వెలుగులోకి తీసుకువచ్చిన మహో న్నత మూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. మహిళల అభ్యున్నతికి సంఘం స్థాపించి మహిళలను చైతన్యవంతం చేసిన మాతృమూర్తి అన్నారు. మహిళల అభ్యు న్నతికి కృషి చేస్తున్న క్రమంలో సావిత్రి బాయి పూలే ఎన్నెన్నో అవరోధాలను అధిగమించారని గుర్తుచేశారు. ఆమె ఆనాడు చేసిన కృషి, త్యాగం వల్లనే నేడు మహిళలు అన్ని రంగాల్లో సముచిత స్థానం పొందుతున్నారన్నారు. నేటి మహిళలు, యువతులు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకుని, సమసమాజ నిర్మాణం లో తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్ర మంలో మహిళలు అనంతమ్మ, పార్వతమ్మ, అంజనమ్మ, శిరీష,శకుంతల,పల్లవి, శోభా, అంజమ్మ, సావిత్రి,సత్యమ్మ,పకిరమ్మ,అమృతమ్మ, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో దశల వారీగా సమస్యల పరిష్కారం

**కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్**



**అల్వాల్, జనవరి 3 (నినాదం):** డివిజన్ లో దశలవారీగా సమస్యలకు పరిష్కారంతోపాటుగా శాశ్వత ప్రతిపాదనలన అభివ ృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని న్యూ శ్రీనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో మహిళల పిలుపుమేరకు కార్పొరేటర్ వైపు ప్రేమ్ కుమార్ కమ్యూనిటీ హాల్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు కుట్టుమిషన్లు కావాలని మహిళా భవనం ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది అనంతరం నూతన సంవత్సర కేకును కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎండి రషీద్ బక్క ఎబెల్,సునీత,లక్ష్మీ,సలోమి, సంపూర్ణ, కాంగ్రెస్ నాయకులు బాబు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిలో అక్రమాలు చేపడితే కఠినచర్యలు

**తహసీల్దార్ రవీందర్ దత్తు**



**రాజేంద్రనగర్ జనవరి 3 (నినాదం):** ప్రభుత్వ భూమిలో అక్రమాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ తాసిల్దార్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి గ్రామం లో రెవిన్యూ అధికారులు సిబ్బంది తో కలిసి సర్వే నంబర్ 50 ప్రభుత్వ లావుని పట్టా రైతులతో కలసి భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిలో అక్రమాలు, క్రయవిక్రయాలు అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రవీందర్ దత్తు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 3 (నినాదం):** మచ్చ బొల్లారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కృష్ణ? గౌడ్, శ్రీశైలం యాదవ్, కేబుల్ శేఖర్, నరేందర్ రెడ్డి (లడ్డు) ,శ్రీధర్ రెడ్డి ,బలవంత రెడ్డి, దిడ్ల స్వామి ,కొండల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ సహదేవ్ భగీరత్ ,జోసెఫ్, సదానందం ,నరేష్ ,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# నినాదం
ఆదివారం 04 డిసెంబర్ 2025
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


ఎన్నికల డ్రామాలు

## మొదలు పెట్టిన ఎంఐఎం పార్టీ

**-కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయి**

**-బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్**



**కరీంనగర్, జనవరి 3(నినాదం):** నగరపాలక సంస్థ ఎన్నికల కోసం ఎంఐఎం డ్రామాలు మొదలుపెట్టిందని , కార్పొరేషన్ ఎన్నికల కోసంకాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయనిబిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్ ఆరోపించారు. శనివారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే కేంద్ర ప్రభుత్వం నిధులతోనని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందన్నారు మైనారిటీ డివిజన్ల అభివృద్ధి కూడా బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే జరిగిందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి , పార్లమెంట్ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు. కరీంనగర్ పట్టణంలోని మైనార్టీలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ధి జరిగిందని., సుకన్య యోజన స్ట్రీట్ వెండర్స్ లోన్స్ ,పీఎంఈజీబీ లోన్స్ , ఉజ్వల యోజన ఇంకా చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలతో మైనార్టీలకు ఎంతో మేలు జరిగిందన్నారు.ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లకు పండుగ అన్నట్టు కరీంనగర్లోని కొన్ని రాజకీయ పార్టీల పరిస్థితి ఉందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు మళ్ళీ మైనార్టీలను మోసం చేయడానికి, మరోసారి ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కుట్రలు చేస్తున్నాయన్నారు. మైనార్టీలను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆ మూడు పార్టీలకు లేదని , ఆ మూడు పార్టీలు మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. ఎంఐఎం పార్టీకి ఎన్నికలు వచ్చినప్పుడే మైనార్టీ సమాజం గుర్తుకు వస్తుందని, ఆ తర్వాత వారి కష్టాలను బాధలను. ఏ నాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎంఐఎం ఎప్పుడూ తన రాజకీయ స్వలాభం కోసమే పాకులాడుతుందని, గతంలో టిఆర్ఎస్ తోటి పొత్తు ఉండి మైనార్టీలను మోసం చేసిందని , నేడు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని అదేవిధంగా మైనార్టీలను మళ్లీ మోసం చేసే ఆలోచన చేస్తుందన్నారు. మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్న ఎంఐఎం పార్టీకి జరగబోయే ఎన్నికల్లో మైనార్టీ సమాజం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కుల మతాలకతీతంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని , ముఖ్యంగా మైనార్టీ సమాజ అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమైందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. మైనార్టీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న బిజెపికి మైనార్టీలంతా అండగా నిలిచి, జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి దోహదపడాలని ఆయన కోరారు . బిజెపి అభ్యర్థుల గెలుపుతో మైనార్టీ డివిజన్లో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగురుతుందని, బల్దియా మేయర్ పీఠం కూడా బిజెపి దేనని ఆయన జోస్యం చెప్పారు.

## వ్యసనాలకు బానిసలు కావద్దు

**-ప్రముఖ సీనియర్ వైద్యులు భూమారెడ్డి**




**ఆర్మూర్, జనవరి 3 ( నినాదం) :** ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారే అన్ని లక్ష్యాలు సాధించవచ్చని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రముఖ వైద్యులు భూమారెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలం లోని హాస కొత్తూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యం ఎలా కాపాడుకోవాలో, వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆరోగ్య లక్షణాలే ముఖ్యమని శనివారం రోజున పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యసనాలకు బానిసలు కావద్దు, ఆరోగ్య లక్షణాలపై ప్రముఖ వైద్యులు భూమారెడ్డి విద్యార్థులకు అవగాహనతో పాటు, పలు సూచనలు స్థలాలు సూచించారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా మానసిక శారీరక,వ్యక్తిగత ఆరోగ్యం మెరుగు పడుతుందని, ఏరోబిక్ వ్యాయామం చేయడం ద్వారా శరీరం లో ఎండార్ఫిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అవుతుందని, దానివల్ల మెదడు మరింత ఉత్తేజం పొందుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ భూమారెడ్డి అన్నారు. ప్రతిరోజూ తప్పనిసరిగా ఆకు కూరలు కూరగాయలు విటమిన్ లున్న ఆహారం తీసుకోవాలని,ప్రతిరోజూ 30 శాతం ప్రోటీన్ అవసరమని, పండ్లు మొలకేత్తిన విత్తనాలు తీసుకోవడం ద్వారా మలబద్ధకం సమస్య లేకుండ ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. మార్కెట్ లో సులభంగా లభించే ఫ్రై ఫుడ్ లు తీసుకోవద్దని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, పర్సనాలిటీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రాగి,జావా, జొన్న లకు ఆహార పదార్థాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రధానోపాధ్యాయులు అరుణ శ్రీ, అధ్యక్షతన జరిగిన,ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవతి గంగాధర్, మాజీ సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**-మహిళా ఉపాధ్యాయులకు సన్మానించిన ప్రజాప్రతినిధులు**



**ఆర్మూర్, జనవరి 3 ( నినాదం) :**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని జగిర్యాల్ గ్రామజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడల ప్రసాద్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళు లర్పించి, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాలల్లో విద్యార్థుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,స్త్రీల విద్యాభివృద్ధి కోసం, సమాజంలో మహిళల గుర్తింపు కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి అని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, రాజేశ్వర్వార్డు సభ్యులు,రాజేశ్వర్, సుదర్శన్, కళ్యాణ్పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం.చంద్రమోహన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు, పాల్గొన్నారు.

### ఖాదిమానే మిల్లత్‌కు

# అండగా తోడ్పాటునందిస్తాం

**-వితంతువులకు పెన్షన్లు, పేదలకు బ్లాకెంట్లను పంపిణీ**

**-ఖాదిమానే మిల్లత్ 2026 క్యాలెండర్ (కాలమాని) ఆవిష్కరణ చేసిన**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




కరీంనగర్ జనవరి 03(నినాదం)
నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయినటువంటి ఖాదిమానే మిల్లత్ కరీంనగర్ కు అండగా ఉండి రాష్ట్ర ప్రభుత్వం తరఫున తోడ్పాటునందిస్తామని, ఖాదిమానే మిల్లత్ సంస్థ కరీంనగర్ వేదికగా కుల, మతాలకతీతంగా చేస్తున్న సేవలు అభినందనీయమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని రాజీవ్ చౌక్ లో గల అస్లమీ సిటీ సెంటర్ కాంప్లెక్స్ లో ఖాది మానే మిల్లత్ కార్యాలయంలో వితంతువులకు పెన్షన్లు పేదలకు చలి బ్లాన్కెట్లను పంపిణీ చేసిన అనంతరం సంస్థ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా చలికాలం పేదలకు బ్లాంకెట్లను పంపిణీ, దివంగత సమద్ నవాబ్ స్వంత డబ్బుతో, తన తల్లి పేరిట జ్ఞాపకార్థంగా గత కొద్ది సంవత్సరాల నుండి ప్రతి ఏటా పేదలకు చలికాలం దృష్ట్యా బ్లాంకెట్ల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుమారుడు సంస్థ తరఫున బాధ్యతలు చేపట్టి నవాబ్ భాయి ఆశయ సాధనకు కృషి చేయడం సంతోషదయకమన్నారు. ఖాదిమానే మిల్లత్ సేవా సంస్థ ద్వారా పేద రోగులకు వైద్య సదుపాయం, ప్రతినెల వితంతువులకు పెన్షన్లు, నిరుపేద ఖైదీలను జైలు నుంచి విడిపించడానికి న్యాయ సహాయం, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే నిరుపేద విద్యార్థులకు విద్యాపరమైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, పలకలు, బ్యాగులు వంటివి సమకూర్చడం, అనాథల అంత్రక్రియలకు ఏర్పాటు చేయడం, పేదలు తమ కాళ్లపై నిలబడి బ్రతికేలా వారి జీవనోపాధి కోసం ఉచితంగా టైలరింగ్ సెంటర్ ఏర్పాటు, పేద, మధ్యతరగతి వ్యాపారుల కోసం వడ్డీ లేని రుణాలను అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. ఖాదిమానే మిల్లత్ కు ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపును ఇచ్చి సంస్థ కార్యకలాపాలు విస్తరణ కోసం తన వంతు శక్తివంచన లేకుండా సాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఖాధిమానే మిల్లత్ సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ అంజదుల్లా బేగ్, ఫసి, ఖురేషి, సమద్ నవాబ్ కుమారులు, అబ్దుల్ అహద్ నవీద్, అబ్దుల్ అలీం నవాజ్, సోదరులు సలీం సాజిద్, సాలార్ వాజిద్, అఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎసిపి మాధవి

**-నాలుగు లారీల తనిఖీ - లోడ్ పరిమితి పరిశీలన**

**-అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం**



**జమ్మికుంట, జనవరి 3 (నినాదం):**
హుజురాబాద్ ఏసీపీ ఆధ్వర్యంలో వీణవంక మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా పోతిరెడ్డి పల్లి, కొండపాక, చల్లూరు, మల్లారెడ్డి పల్లి గ్రామాల పరిధిలోని ఇసుక క్వారీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదే సమయంలో రహదారులపై ప్రయాణిస్తున్న నాలుగు లారీలను ఆపి తనిఖీ చేసి, వాటిలో తరలిస్తున్న ఇసుక లోడ్ అనుమతించిన పరిమితిలో ఉందో లేదో సవివరంగా పరిశీలించారు.అనుమతి పత్రాలు, రవాణా చలానాలు, వాహన లోడ్ పరిమితి వంటి అంశాలను అధికారులు తనిఖీ చేయగా, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై పూర్తిస్థాయిలో నియంత్రణ తీసుకువచ్చేలా రెడ్డిపల్లి, చల్లూరు, కొరపల్లి, నాగారం ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఏసీపీ లేడి సింగం తెలిపారు. మండలవ్యాప్తంగా నిత్యం నిఘా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీతో పాటు జమ్మికుంట సీఐ లక్ష్మి నారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవానికి హాజరైన కెప్టెన్ లక్ష్మీకాంతారావు



**జమ్మికుంట, జనవరి 3 (నినాదం):**
యువనేత ఎల్వి అర్జున్ కుమార్తె నామకరణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీ కెప్టెన్, రిటైర్డ్ ఐజి నవీన్ చంద్ దంపతులు.పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, బి ఆర్ ఎస్ నేత దివంగత ఎల్వి రమణారావు కుమారుడు ఎల్వి అర్జున్ – స్నేహ దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవం శనివారం స్థానిక పట్టణంలోని హుజురాబాద్ క్లబ్ లోని వి ఎల్ ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై చిన్నారిని, అర్జున్ దంపతులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు దంపతులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి వేముగంటి నవీన్ చంద్ దంపతులు, పివి మదన్మోహన్ రావు, అడిషనల్ డిసిపి వెంకట రమణ, ఎసిపి రమణమూర్తి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, ఎం వి ఐ కంచి వేణు, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, చింత శ్రీనివాస్, తోట రాజేంద్ర ప్రసాద్, చింత శ్రీనివాస్, ముక్కెర రాజు, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, మహాకళ వీరసేనారెడ్డి, లక్ష్మణమూర్తి, సాంబమూర్తి, అందె వెంకటేశ్వర్ రావు, కె. భాస్కర్ రెడ్డి, విప్లవదత్ శుక్లా, ఒంటెల రమణారెడ్డి, ఎర్రం నారాయణరెడ్డి, ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకుడు నరేందర్, జబ్బార్, కరాటే రమేష్, ఐవి నరేష్, పందిళ్ళ రాజలింగమూర్తి, విజేందర్ శర్మ, మంచికట్ల మురళి, భిక్షపతి, అంగరక రాజేంద్ర ప్రసాద్, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్ లిస్ట్‌లో గోల్మాల్




**జమ్మికుంట, జనవరి 3 (నినాదం):**
జమ్మికుంట మున్సిపాలిటీ అధికారులు విడుదల చేసిన 30 వార్డులకు చెందిన ఓటర్ లిస్టులలో గోల్మాల్ గందరగోళం చోటుచేసుకుంది. ఓటర్ లిస్టులో డబుల్ పేర్లు రావడం, చనిపోయిన వారి కి ఓటు హక్కు కొనసాగడం ,ఇంటి నంబర్లు లేనటువంటి వ్యక్తులకు ఓటు హక్కు రావడంపై పరిశీలించిన ప్రజలు తమకు తెలువకుండా తమ ఇంటి నెంబర్ పై గుర్తుతెలియని బోగస్ ఓట్లు ఎక్కడివని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. 28వ వార్డులో వింత పరిస్థితి వెలుగు చూసింది. వార్డులోని ఇంటి నంబర్ 7-7-137/1 యజమాని అల్లం చంద్రయ్య తన ఇంట్లో తమకు సంబంధం లేని 6 ఓట్లు నమోదయ్యాయని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ కి ఫిర్యాదు చేశారు. తమ కుటుంబసభ్యులు కాకపోయినా, ఎవరో తెలియని వ్యక్తుల పేర్లు తమ ఇంటి నంబర్ తో ఓటర్ లిస్ట్ లో ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. 30వార్డులలో ఒకే వ్యక్తి కి రెండేసి ఓట్ల చొప్పున సుమారు 300 ఓట్లు ఉన్నాయని, మృతి చెందిన వారు ఓట్లు 100కి పైగా ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. కొందరు ఇంటి నెంబర్ తో సంబంధం లేని బోగస్ ఓట్లు తొలగించాలని తహశీల్దార్ ని కోరినట్లు తెలిపారు. ఒకే ఇంటి నంబర్ కలిగిన కుటుంబ సభ్యుల ఓట్లు వేర్వేరు ప్రాంతాల్లో నమోదు కావడం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇతర వార్డులకు చెందిన ఓటర్లను వేరే వార్డులలో చేర్చడం వల్ల డీలిమిటేషన్ నిబంధనలకు విరుద్ధంగా జాబితా తయారైందని ఆరోపించారు. జాబితాలో కొందరికి ఒకే ఫోటో ఇద్దరు ముగ్గురికి వచ్చినట్లు పిర్యాదు చేశారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం




**ధర్మపురి ప్రతినిధి, జనవరి 03 ( నినాదం):**
భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కోసం సామాజిక అడ్డంకులను అధిగమిస్తూ అలుపెరుగని పోరాటం సాగించిన సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కమలాపూర్, నాగారం గ్రామ సర్పంచులు కుమ్మరి తిరుపతి,చిలుముల లక్ష్మణ్ అన్నారు. ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా వక్తలు మాట్లాడుతూ మహిళా హక్కులు, దళిత సాధికారత, సామాజిక న్యాయం కోసం సాగిన ఉద్యమానికి ప్రతీకగా సావిత్రిబాయి పూలే జీవితం నిదర్శనం అని అన్నారు. సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని అన్నారు.లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీబాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని , ఆమె ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని కోరారు.మహిళ ఉపాధ్యాయినిలు మ్యాన సునీత, భోజనపు శ్రీలత, అంగన్వాడీ ఉపాధ్యాయులు తోడేటి సంపూర్ణ,చెన్నోజి వెంకటమ్మ లను కమలాపూర్,నాగారం సర్పంచ్ లు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎదుల మహేష్ , ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,నూనావత్ రాజేష్, మ్యాన సునీత ,మాదాసు సూర్య తేజ వార్డ్ సభ్యులు నేరేళ్ల రమేష్ గౌడ్, ఒడ్డేటి శంకర్,దిటి లక్ష్మణ్ నాయకులు ఒడ్డేటి నరేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వేడుకలు



**ఆర్మూర్, జనవరి 3 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో కమ్మర్పల్లి మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి జయంతి వేడుకను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. వై. ఎస్. మండల గౌరవధ్యక్షులు కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలెపు నరసయ్య మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే లాంటి చరిత్రలో విద్యార్థినులు ఇప్పటినుంచే తెలుసుకోవాలని సూచించారు.ఏ. వై.ఎస్. మండల అధ్యక్షులు సుంకరి విజయ్ మాట్లాడుతూ, జయంతి ,వర్ధంతిలు ఒక చరిత్ర కలిగిన మహనీయుల వేడుకలను నిర్వహించారు. కాబట్టి ఈరోజు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే భారతదేశ చరిత్రలో ఒక గొప్ప చరిత్ర కాబట్టే ఈరోజు ఇక్కడ ఆ తల్లి జయంతిని జరుపుతున్నట్లు గుర్తు చేశారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే సేవలను గుర్తించి ఈరోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటినుండి మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవం నిర్వహించాలని గెజిట్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏ. వై. ఎస్. గుర్రం నరేష్ మాట్లాడుతూ, చదువుల తల్లి సావిత్రిబాయి గారి చరిత్రను గుర్తుచేస్తూ సావిత్రిబాయి పూలే లాంటి భారతదేశ మహిళా మహారాణుల చరిత్రలు తెలుసుకొని విద్యార్థునులు కూడా సావిత్రిబాయి వారి స్ఫూర్తిని తీసుకొని దేశసేవకై ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ మహిళా ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఏవైఎస్ సలహాదారు తెడ్డు రమేష్,కార్యవర్గ సభ్యులు లెక్చరర్ సాయన్న, మేకల శ్రీకాంత్,గుర్రం నరేష్, వినయ్, గుర్రం సాగర్, ప్రజాపంత కార్మిక సంఘం నేత సారా సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే జీవితం నేటి తరంకు ఆదర్శం..



**నేలకొండపల్లి జనవరి 03 ( నినాదం):**
ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే నేటి తరం కు ఆదర్శమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పేర్కొన్నారు.నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతీయ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.యూటీఎఫ్,పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా యంఈవో మాట్లాడారు.సావిత్రిబాయి పూలే జీవితం తెలుసుకోవాలని అన్నారు. విద్యతోనే ఏదైనా సాధించవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తొర్తి సురేష్, టి.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలేరు జనవరి 03 ( నినాదం):** నేలకొండపల్లి మండల కేంద్రం లో శనివారం వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతి నిధులు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యంఈవో బీ.చలపతిరావు చేతుల మీదుగా క్యాలెండర్,డైరీ ని ఆవిష్కరించారు.సంఘం ప్రతినిధులు పద్మ, అరవింద్,జ్యోతి,తొర్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు. యంఈవో చలపతిరావు, సంఘం ప్రతినిధులు,టీ.సురేష్,షేక్ రేహానా,భవాని,శ్రీదేవి పాల్గొన్నారు.

# మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే చేసిన గొప్ప సేవలు

### జిల్లా కలెక్టర్ అభిలాష





**నిర్మల్ ప్రతినిధి, జనవరి3 (నినాదం):** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ ఉన్నతి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రి బాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని అన్నారు. తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. బాలికలు పాఠశాలను మానివేయకుండా ఉండేలా ఉపాధ్యాయులు పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. బాల్యవివాహాలని నిర్మూలించేలా ఉపాధ్యాయులు సహకరించాలని తెలిపారు. బాలికలను చదువులో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. బాలికల అక్షరాస్యతలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ గోడ ప్రతులను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. టిజిఆర్ఎస్ జెసి సోఫీనగర్ విద్యార్థిని శ్రీజ తాను గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించారు. విద్యార్థి ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. ఇటీవలి కేజీబీవీ నిర్మల్ విద్యార్థిని నక్షత్ర అంతర్జాతీయ అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక అవడంతో, విద్యార్థిని కలెక్టర్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, బిసి సంఘ నాయకులు డాక్టర్ ఉప్పు కృష్ణం రాజు, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతా చర్యలు పర్యవేక్షణ

### గోదావరిఖనిలో సీఐ అకస్మాత్తు తనిఖీలు
### సీసీ కెమెరాలు పనిచేయాలి .. సీఐ ఇంద్రసేనారెడ్డి





**గోదావరిఖని, జనవరి3 (నినాదం):** బ్యాంకుల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎంలలో ఆయన అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రమేష్‌నగర్, లక్ష్మీనగర్, మార్కండేయ కాలనీ ప్రాంతాల్లోని వివిధ బ్యాంకులు, ఏటీఎంలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ..బ్యాంకులు, ఏటీఎంలలో ఉన్న సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేయాలని, హై రిజల్యూషన్‌లో ఉండాలని, అలారం సిస్టమ్స్, లైటింగ్, స్ట్రాంగ్ రూమ్ భద్రతను పటిష్టం చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. సీసీ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలను కూడా పరిశీలించారు.నేర నివారణలో సీసీ కెమెరాలు కీలకంగా ఉపయోగపడతాయని, బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే బ్యాంకులలోకి వచ్చే కస్టమర్లకు డబ్బు డ్రా చేసిన తర్వాత అప్రమత్తంగా ఉండాలనే విషయంపై అవగాహన కల్పించాలని కోరారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### కాగజ్నగర్ డి.ఎస్.పి వహీదుద్దీన్




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి3(నినాదం) :** క్రీడలతో శారీరక వికాసం తో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని కాగజ్నగర్ డిఎస్పి వహీదుద్దీన్ అన్నారు. శనివారం కౌటాల మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో కౌటాల స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కౌటాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఆటలో గెలుపోటములు సహజమేనని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌటాల సిఐ సంతోష్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్, కౌటాల సర్పంచ్ సక్క శంకర్, ఉప సర్పంచ్ డబ్బా గోపాల్, ప్రియా మిల్క్ డిస్ట్రిబ్యూటర్ నారాయణ, నాయకులు పసునూరి తిరుపతి డబ్బా బాబు, పెద్దపల్లి భీమన్న, నిర్వాహకులు రాము,రాజు, శ్రావణ్ దిలీప్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**మంథని టౌన్ జనవరి 03 (నినాదం):** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా లోకానికి ఆదర్శమని మంథని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆమె బాలికల విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమాన తలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్యను అందించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని ఆమె ఆశయాలను కొనసా గించాలని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఆమె విద్య కోసం జ్యోతిరావు పూలే ఎంతో తోడ్పాటు అందిం చారని వివరించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ ఆ పుణ్య దంపతులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ప్రయత్నం చేసి జీవితంలో ఉన్నత స్థానం లో నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, రాజ్ కుమార్, పాషా, మయూరి, మనోహర్, శైలజ, సుదర్శన్, జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్కార్, యాజమాన్యానికి తొత్తులుగా గెలిచిన సంఘాలు

### కార్మికవర్గ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలం
### ఇచ్చిన హామీలు..చేసిన వాగ్దానాల పై మౌనవ్రతం
### టీబిజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 03(నినాదం):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. శనివారం ఆర్జీ–2 యూనియన్ ఆఫీసులో నిర్వహించిన ఓసీపీ–3 బేస్ వర్క్ షాప్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమాయ్యారని ఆరోపించారు. గతంలో టీబీజీకేస్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికవర్గానికి 70కిపైగా హక్కులను సాధించిన విషయం గుర్తు చేశారు. కారుణ్య నియామకాలు, మ్యాచింగ్ గ్రాంట్, అండర్ గ్రౌండ్ కార్మికులకు యూనిఫాం, వన్ పర్సెంట్ విద్యుత్ చార్జీల రద్దు, ఏసీలకు ఉచిత విద్యుత్తు, 10లక్షల ఇంటి రుణానికి వడ్డీ తిరిగి చెల్లింపు, తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, రెండు అదనపు పిహెచ్డీలు ఇలా ఎన్నో హక్కులు గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ సాధించిందని పేర్కొన్నారు. యూనియన్ ఎలక్షన్స్ లో ఏఐటీయూసి మేనిఫెస్టోలో కార్మికులకు 47 హామీలను, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ 39 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా గెలిచి రెండు యేండ్లు ముగిసినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కార్మికులను మోసం చేశాయని విమర్శించారు. యాజమాన్యం కారుణ్య నియామకాలు రద్దు చేసేందుకు చేస్తున్న కుట్రలో ఈ రెండు సంఘాల భాగస్వామ్యం ఉందని అన్నారు. కార్మిక సమస్యలను గాలికి వదిలేసి స్వప్రయోజనాలకు పాకులడుతూ పబ్బం గడుపుతున్నాయని ధ్వజమెత్తారు. యాజమాన్యం ఇష్టారీతిన కార్మికులను మానసికంగా వేధింపులకు, ఇబ్బందులకు గురి చేసే విధంగా సర్కులర్స్ విడుదల చేస్తున్నప్పటికి గుర్తింపు, ప్రతినిధ్య హోదాలో స్పందించాల్సిన సంఘాలు మౌనంగా వ్యవహరించడం పై మండిపడ్డారు. నిరంతరం కార్మిక హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, కార్మిక శ్రేయస్సే లక్ష్యంగా కృషి చేస్తున్న సంఘం టీబీజీకేఎస్ అని స్పష్టం చేశారు. అనంతరం బేస్ వర్క్ షాప్ ఇన్చార్జిగా పల్లె నాగరాజు, అసిస్టెంట్ ఇన్చార్జిగా బెజ్జాల రమేష్ లను నియమించినట్లు తెలిపారు. యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి , కేంద్ర కమిటీ నాయకులు బేతి చంద్రయ్య , హరిప్రసాద్, అనిల్ రెడ్డి, రవితేజ,శ్రీనివాస్, వెంకటేష్, మార్క నరేష్ శ్రీనివాస్,బురికి రమేష్, ముక్కెర రమేష్, శ్రీధర్ ,రాజేష్, కమలాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్యాన్ని నింపిన తల్లి సావిత్రిబాయి పూలే

### మాజీ జెడ్పిటిసి మూల సరోజన రెడ్డి



**మంథని టౌన్ జనవరి3 (నినాదం):** భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా సంఘసంస్కర్తగా మహిళల్లో చైతన్య నింపి మహిళలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గొప్ప మానవతావాదిగాగుర్తింపు తెచ్చుకున్నారని మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళా లెక్చరర్లు కే. ఝాన్సీ, ఎం శ్రీదేవి, సబిత, మౌనిక లను శాలువతో ఆమె సన్మానించారు. అనంతరం సామాజిక సేవలో సావిత్రిబాయి పూలే అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి బి లాలిత్య హెచ్ ఇసి ఫస్ట్ ఇయర్, ద్వితీయ బహుమతి శ్రీనిధి ఎంపీసీ సెకండ్ ఇయర్, తృతీయ బహుమతి కె. అభినయ హెచ్ఈసి సెకండియర్ విద్యార్థినులను శాలువాతో సన్మానించి మెమొంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మూల సరోజన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు అని, సంఘసంస్కర్త కవయిత్రి అని పేర్కొన్నారు. అనేక పాఠశాలలు నెలకొల్పి మహిళలకు విద్యను అందించారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని, బాల్య వివాహాలను రూపుమాపారని, అనాథ ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మానవతావాది అని తెలిపారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆమె బాటలో నడవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్, అధ్యాపకులు బి. శ్రీధర్ రావు, ఆర్. తిరుమల్, ఎల్ఆర్కే రాజేశ్వరరెడ్డి, సిహెచ్ నగేష్ లతోపాటు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన బిజెపి సీనియర్ నాయకులు

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 03.(నినాదం):** నిర్మల్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ లిస్టు తప్పల తడకగా చేయబడిందని గ్రామాలలోని ఓరట్లను నిర్మల్ వార్డులలో చేర్చడం మరియు ఆ వార్డు కి సంబంధం లేని ఓ వర్గం వ్యక్తుల ఓట్ల ను హిందు మెజారిటీ వార్డులలో అక్రమంగా చేర్చడం జరిగిందని వీటిని వెంటనే తొలగించాలని ఈ రోజు నిర్మల్ మున్సిపల్ కమీషనర్ ని కలిసిన నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ అంజు కుమార్ రెడ్డి మరియు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి మరియు అసెంబ్లి కన్వనర్ శ్రీ గాదె విలాస్ . కమీషనర్ వెంటనే స్పందించి గతంలో 2019 లో ఉన్న మున్సిపల్ ఓటర్ లిష్ట్ ని పరిశిలిస్తూ తప్పులను సరిదిద్దుతున్నామని త్వరలో కొత్త లిష్ట్ లో అన్ని సవరణలు జరుగుతాయని హామీ ఇవ్వడం జరిగింది.



# జనసేనలో చేరిన మంథని సంపత్



**గోదావరిఖని, జనవరి 03 (నినాదం):** జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో గోదావరిఖని కు చెందిన మంథని సంపత్ జనసేన పార్టీలో చేరారు. కొండగట్టులో జరిగిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా సంపత్‌కు పార్టీ కండువా కప్పి సభ్యత్వం కల్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గోదావరిఖని ప్రాంతంలో జనసేనను బలోపేతం చేసే దిశగా మంథని సంపత్ పనిచేస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రి బాయి పూలే

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్



**మంథని టౌన్ జనవరి3 (నినాదం):** అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ సామాజిక చరిత్రలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీ యురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. 19వ శతాబ్దంలో స్త్రీలు చదువు కోవడం అపరాధంగా భావించిన కాలంలో, అణచివేతకు గురైన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచారు అని వారు తెలిపారు. జనవరి 3న ఆమె జయంతిని జరుపు కోవడం కేవలం ఒక మహానుభావురాలిని స్మరించుకోవడమే కాదని సమానత్వం, సామాజిక న్యాయం పట్ల మన బాధ్యత ను మరోసారి గుర్తు చేసుకోవడమేనని వారు తెలిపారు.నేటి సమకాలీన సమాజంలో, మహిళల అక్షరాస్యత రేటు పెరగడం, మహిళలు రాజకీయాల్లో, క్రీడల్లో సాధిస్తున్న విజయాలను చూస్తుంటే, సావిత్రిబాయి ఆశయాలు ఇప్పటికీ ఎంత ముఖ్యమై నవో అర్థమవుతుందిని వారు పేర్కొన్నారు. ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ముఖ్యంగా మహిళల హక్కులు, విద్యావకాశాల పట్ల మన దృక్పథాన్ని మార్చే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు. ఏఐసీసీ అధినేత్రి సోనియమ్మ ఆశీస్సులతో, రాహుల్ గాంధీ మార్గదర్శ కత్వంలో తెలంగాణ లోని పేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అన్నిరకాల సంక్షేమ,అభివృద్ధి పథకాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తోందని వారు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మహిళల అభ్యున్నతి కోసం, కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే లక్ష్యంగా మేం అందరం చిత్తశుద్ధితో పనిచేస్తున్నా మని ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్ర మాలన్నీ కూడా తెలంగా ణలో విద్య, ఆర్థిక స్వావలంబ నకుఎంతగానో దోహద పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎలక్ట్రిసిరిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, మాజీ ఫాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఐలి. శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, కిషన్ జి పాల్గొన్నారు.

# ఉత్తమ మహిళాఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్న గోల్డ్ బల్బీర్ కౌర్

### గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌కు అవార్డును అందజేసిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్, జనవరి 03(నినాదం):** ఉత్తమ మహిళాఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్న గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గో ల్డ్ బల్బీర్ కౌర్ అందుకున్నారు.భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే 195 వ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలె క్టర్ అడిటోరియంలో ఏర్పాటు చేసిన మహిళ ఉ పాధ్యాయ దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రి న్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ కి ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు గా అవార్డు అందచేశారు. డి.ఈ.ఓ శారదా, డి.ఐ.ఈ.ఓ కల్ప న, డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ రంగారెడ్డి, ఎం. ఈ.ఓ ఆరెపల్లి రాజయ్య పాల్గొన్నారు.

# మా ఓటు మా వార్డులో లేదు సార్

### ముసాయిదా ఓటర్ల జాబితా లో తప్పులు.. ఓటర్ల తిప్పలు
### మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం




**సుల్తానాబాద్, జనవరి 03(నినాదం):** మా వార్డులో మా ఓటు లేదని ముసాయిదా ఓ టర్ జాబితా లో తప్పులు దొర్లయని 3వ వార్డు ఓ టర్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కు వినతిపత్రం అందజేశారు. శనివారం సుల్తానాబా ద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం లో 3 వ వార్డుకు చెందిన ప్రజలు తమ ఓటు తమ వార్డులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ వార్డులో యేండ్ల తరబడి నివాసంఉంటున్నామని గతంలో మున్సిపల్, ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓ టు వేశామని కమిషనర్ కు చెప్పారు. తప్పుల త డకగా ఉన్న ముసాయిదా ఓటర్ జాబితాలో ఏ వార్డులో ఉన్న మూడో వార్డుకు మార్చాలనివారు కోరారు. అలాగే ఎనిమిదవ వార్డు ముసాయిదా జాబితాలో చాలా తప్పులు దొర్లయని,ఎనిమిదో వార్డులోని ఓటర్లు ఏడో వార్డులో నమోదు కావ డం జరిగిందని, ఓటర్ జాబితాలో ఇంటి నెంబర్లు ఉన్న ఓటర్లను క్రమ పద్ధతిలో చేయాలని కాంగ్రెస్ నాయకుడు చింతల రాజు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిబంధన ప్రకారం ము సాయిదా ఓటర్ జాబితా అభ్యంతరాలను స్వీకరి స్తామని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక సాయం



**గోదావరిఖని, జనవరి3 (నినాదం):** గోదావరిఖని ఎల్బీ నగర్ కు చెందిన చంద్రగిరి శశిప్రసాద్‌కు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి ఆర్థిక సాయం అందించారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శశిప్రసాద్ ప్రస్తుతం డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న హరీష్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఫౌండేషన్ తరఫున 10,000 రూపాయలు అందజేశారు.రామగుండంలో కాలుష్యం కారణంగా కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కాలుష్య రహిత పరిశ్రమల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శివకుమార్, ఫౌండేషన్ ఇన్‌చార్జ్ సిగిరి రాము, సభ్యుడు యుగేందర్, బీఆర్ఎస్ నాయకులు కొండ సురేష్, అనిల్, రాజులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ 2002తో, ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి3(నినాదం):** ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో 2025 ఓటర్ల జాబితా ఓటర్ల మ్యాప్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్రత వలన ఓటర్ల జాబితాపై అధికారులతో, రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ విసిలో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి, కలెక్టర్ అబిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితా కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2002 లో చేసిన ఎస్ఐఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎస్ఐఆర్ ఓటరు జాబితా మ్యాపింగ్ ఇప్పటివరకు 41 శాతం పూర్తయిందని, రాబోయే 15 రోజులలో కనీసం 70 శాతం మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ 2002 ను ఎస్ఐఆర్ 2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఆయా అధికారులకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పని చేయాలని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిం చాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని , ఎస్ఐఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల కోసం కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**నిర్మల్ ప్రతినిధి,(లక్ష్మణ చందా) జనవరి.(నినాదం):** లక్ష్మణచందా మండలం వద్యాల్ గ్రామంలో అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు విన్నవించారు. శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ ను కలిసి ఇందిరమ్మ ఇండ్ల విషయమై చర్చించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు సరేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళల విద్యాభివృద్ధిలో సావిత్రిబాయిది కీలకపాత్ర

- సావిత్రిబాయి పూలే చొరవ వల్లే అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతి
- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్, జనవరి 3(నినాదం)**

సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి బాటలు వేసి ఆదర్శంగా నిలిచారని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ అశ్విని వాకడే తానాజీ పేర్కొన్నారు. ఆమె కృషి వల్లే నేడు మహిళలన్నిరంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆ మహనీయురాలు చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి ఆమె సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళల హక్కులు విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సావిత్రిబాయి చిన్నప్పట్నుంచి పోరాటపటిమా ధైర్యంతో ముందుకు సాగారని ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకెళ్లాలని సూచించారు. సేవ, విద్య ద్వారా సమాజ పరివర్తనకు తన జీవితాన్ని అంకితం చేసిన మార్గదర్శక సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే సమానత్వం, న్యాయం, కరుణ సూత్రాలకు కట్టుబడి పనిచేశారని, సామాజిక మార్పుకు విద్య అత్యంత శక్తివంతమైన సాధనమని పూలే దృఢంగా విశ్వసించారనీ తెలిపారు. జ్ఞానం, సాధన ద్వారా జీవితాలను మార్చడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేశారనీ, అణగారిన వర్గాలకు పూలే చేసిన కృషి, సేవ మానవత్వానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాలోని మోడల్ స్కూల్ కస్తూర్బా ప్రభుత్వ ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల మహిళా ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఆయా పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు మరింత అంకితభావంతో ఇదే స్ఫూర్తితో పనిచేసే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్,జిఈసిఓ కృపారాణి, విద్యాశాఖ అధికారులు మహిళ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై లారీలు... ఇబ్బందుల్లో వాహనదారులు

**మహాదేవపూర్ జనవరి 3, (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలకు వస్తున్న లారీలు రోడ్లపై నిలుస్తుండటంతో వాహనదారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని కాలేశ్వరం నుండి పలుగుల వెళ్లే రహదారి పై ఇసుక లారీలు నిలిపి వేస్తుండటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఏర్పడింది. ఉదయం పూట దట్టమైన పొగ మంచు కురుస్తుండటం రోడ్లపై లారీలు ఉండటం వల్ల వాహనదారులకు అవి కనపడక ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత పోలీసులు, టీజీఎండిసి అధికారులు ఈ సమస్యపై స్పందించకపోవడం రోజురోజుకు లారీల రద్దీ



పెరగడం క్వారీలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయకపోవడం పట్ల టీజీఎండిసి, పోలీసుల తీరుపట్ల స్థానిక ప్రజలు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు చేపట్టాలని కోరుతున్నారు.





# యూరియా కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 3 (నినాదం)**

ఖమ్మం జిల్లాలో రైతులకు అవస రమైన మేరకు యూరియా సమృ ద్ధిగా అందు బాటులో ఉందని, యూరియా కొరతపై ఎలాంటి అపో హలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రైతులకు భరో సా ఇచ్చారు.శనివారం చింతకాని మండలం నాగులవంచ గ్రామం లోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పా టు చేసిన యూరియా విక్రయ కేం ద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడయూరియా కొనుగోలు చేస్తున్న రైతులతో నేరు గా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13,795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అం దుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇందులో మార్క్ఫెడ్ వద్ద 9,736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్ల వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో ఉన్న సీఆర్పీ స్టాక్ గా 2,495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు వివరించారు.ప్రతి 2,000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా విక్రయ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకు న్నామని తెలిపారు. రైతులకు ముందుగానే సమాచారం అంది స్తూ కూపన్ విధానంలో యూరియా పంపిణీ చేస్తున్నామని చెప్పా రు.రైతులు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని, వారి సాగు విస్తీర్ణానికి అవసరమైన మేరకు మాత్రమే యూరియా అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు సూ చించిన సమయాల్లో వచ్చి యూరి యా తీసుకుని వెళ్లాలని, అధికా రులకు సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గం గాధర్, మధిర వ్యవసాయ సహా య సంచాలకులు విజయ్ చంద్ర, చింతకాని తహసీల్దారు బాజ్జీ ప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**కొడంగల్, జనవరి 3 (నినాదం)**



రోడ్డు ప్రయాణం లో జరుగుతున్న ప్రమాదాలు ఎక్కువ మొత్తంలో మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువతతో కలిసి కోడంగల్ ప్రధాన చౌరస్తాలో భారీ మానవహారంగా ఏర్పడి, వాహనదారులకు రోడ్డు నిబంధనలపై ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్య్రయక్రమంలో ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు .సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "క్షణ కాలం అజాగ్రత్త, మితిమీరిన వేగం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద తమ కోసం ఎదురు చూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తుంచుకొని వాహనం నడపాలి" అని, ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, విన్యాసాల జోలికి వెళ్లకూడదని, హెల్మెట్ అనేది కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాదని, అది మీ ప్రాణానికి రక్షణ కవచమని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత అంశాలను వివరిస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి ప్రాథమిక సూత్రాలను పాటించాలని కోరారు. "రహదారి నిబంధనలు అనేవి శిక్షల కోసం కాదు, మీ క్షేమం కోసం రూపొందించబడ్డాయి. వేగాన్ని మీ మనస్సు ద్వారా యంత్రించుకోవాలి" అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, తమ ఇంట్లోని పెద్దలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని వారించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెల రోజుల కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి రోజూ, ప్రతి ప్రయాణంలో అనుసరించాల్సిన 'జీవన విధానం' కావాలని తెలిపినారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని, ప్రమా దాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని తెలిపినారు . ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవిఐ శ్రీ లక్ష్మి , పరిగి డిఎస్పి శ్రీనివాస్, పరిగి ఎంవిఐ వేరేంద్ర నాయక్,కోడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, కోడంగల్ ఎస్ఐ సత్యనారాయణ, కోడంగల్ లోని లారీ,ఆటో యూనియన్ సభ్యులు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



**నల్లగొండ, జనవరి 3, (నినాదం):**

సావిత్రిబా యి పూలే స్ఫూర్తితో మహిళా విద్య కు కృషి చేయాల్సిన అవసరం ఉం దని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అ న్నారు. సావిత్రిబాయి పూలే 159 వ జయంతిని పురస్కరించుకొని శ నివారం జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో కలెక్టర్ కార్యాలయ సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అ తిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి ని వాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే స్ఫూర్తితోనే భారత రాజ్యాంగంలో విద్యా హక్కు చట్టం, సమానత్వ చట్టాలు పొందుపరచ డం జరిగిందని అన్నారు.ప్రత్యేకించి మహిళా విద్య కోసం ఆమె చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వాలు మహిళ విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, ప్ర త్యేకించి రాష్ట్ర ప్రభుత్వం బాలిక వి ద్యకు ప్రత్యేక పాఠశాలలను నెలకొ ల్పిందని, అలాగే మహిళా, శిశు సం క్షేమ శాఖ ద్వారా బాలికలు మహిళ ల అభ్యున్నతికి కార్యక్రమాల నిర్వ హణతో పాటు, బాలికలు మధ్యలోనే బడిమాని వేయకుండా చూడటం, మహిళా అక్షరాస్య పెంపు కై ఉల్లాస్ వంటి పథకాలను అమలు చే యడం జరుగుతున్నదన్నారు. 18 సంవత్సరాలు పైబడిన మ హి ళలు చదువు నేర్చుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతున్నదని, స్వయం సహాయక మహిళా సం ఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసల్యాడం జరుగుతున్నదని, మ హిళలని చైతన్యం చేయాలన్న ఉద్దేశంతో సావిత్రి బాయిపూలేను స్ఫూ ర్తిగా తీసుకొని వీటన్నిటిని అమలు చేస్తున్నారని, అందువల్ల సావిత్రిబా యి పూలే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు.

బ్రిటిష్ పరిపాలన కాలంలో అనేక ర కాల సామాజిక రుగ్మతలు సమా జంలో ఉండేవని, సతీ సహగమ నం, బాల్య వివాహల వంటి వాటిని వ్యతిరేకిస్తూ జ్యోతిబా పూలే చేప ట్టిన సామాజిక ఉద్యమంలో సావి త్రిబాయి పూలే భాగస్వామి అయి సామాజిక కార్యకర్తగా పని చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రధా న్యత ఇచ్చారని తెలిపారు. జ్యోతి బాపూలే స్థాపించిన “సత్య శోధన” ద్వారా దేశవ్యాప్తంగా మహిళా వి ద్య, సంఘసంస్కరణలపై అ వగా హన కల్పించారని ఆయన పేర్కొ న్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్య కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,జిల్లా బీసీ సంఘం అధ్య క్షులు చక్రహరి రామరాజు, దుడుకు లక్ష్మీనారాయణ, మిర్యాల యాద గి రి, వెంకటేశ్వర్లు, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పరమేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.





# విజయ్ జన నాయకుడు ట్రైలర్ విడుదల

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న తమిళ యాక్షన్ థ్రిల్లర్ ‘జన నాయగన్’. తెలుగులో ‘జన నాయకుడు’ పేరుతో విడుదల కానుంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయిక. మమితబైజు, బాబీ దేఓల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం చిత్ర ట్రైలర్ విడుదలైంది. యాక్షన్‌తో పాటుగా బలమైన భావోద్వేగాలు నిండిన మాస్ ఎంటర్‌టైనర్‌గా చిత్రాన్ని ముస్తాబు చేసినట్లు ప్రచార చిత్ర చూస్తే అర్థమవుతోంది.

## మత్తు వదలరా దర్శకుడి కొత్త సినిమా టీజర్ రిలీజ్

'మత్తు వదలరా' సినిమాలతో ఆకట్టుకున్న దర్శకుడు రితేశ్ రానా.. కమెడియన్ సత్యని హీరోగా పెట్టి ఓ మూవీ తీస్తున్నాడు. అదే 'జెట్లీ'. ఇప్పుడు న్యూఇయర్ శుభాకాంక్షలు చెబుతూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. జనరల్ కంపార్ట్‌మెంట్ హీరో అని సత్య చివరలో చెప్పిన డైలాగ్ ఫన్నీగా ఉంది. సత్య, వెన్నెల కిశోర్, రియా సింఘా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాని పూర్తిగా ఫ్లైట్‌లోనే తీసినట్లు గ్లింప్స్ చూస్తే అనిపించింది. హైజాక్ లాంటిది జరిగితే విమానంలోని ఉన్న వాళ్లు ఎలా ప్రవర్తించారు, తద్వారా ఎలాంటి కామెడీ వచ్చిందనే పాయింట్‌తో మూవీ తీశారనిపిస్తుంది. వెన్నెల కిశోర్ పాత్ర.. నువ్వు హీరోవా? టైర్ 1? టైర్ 2? అని సత్య పాత్రని అడిగితే.. జనరల్ కంపార్ట్‌మెంట్ అని బాగుంది. బహుశా వేసవిలో దీన్ని థియేటర్లలోకి తీసుకొస్తారేమో?



NINADAM CINEMA



## రజనీకాంత్ కొత్త సినిమా ప్రకటన

తమిళ నటుడు రజనీకాంత్ కొత్త సినిమాను ప్రకటించారు. తలైవర్ 173 పేరుతో ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ హీరో కమల్ హాసన్ తన రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషన్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈ మేరకు అధికారికంగా తెలిపారు. రీసెంట్‌గా కూలీ సినిమాతో వచ్చిన రజనీ.. త్వరలో జైలర్-2తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ తర్వాత రజనీ నుంచి వచ్చే సినిమా ఇదే కావడం విశేషం. రజనీకాంత్ 173వ సినిమాను తెరకెక్కించే ఛాన్స్ యంగ్ దర్శకుడు శిబి చక్రవర్తికి దక్కింది. అయితే, ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు గతంలో ప్రకటన వెలువడింది. కానీ, అనూహ్యంగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఆయన తప్పుకోవడంతో శిబి చక్రవర్తికి అవకాశం వరించింది. గతంలో ఆయన దర్శకత్వం వహించిన డాన్ సినిమా సెన్సేషనల్ హిట్ అందుకుంది. అయితే, ఇప్పుడు రజనీకాంత్ కోసం అదిరిపోయే కథతో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కామెడీతో కూడిన ఓ కమర్షియల్ యాక్షన్ సినిమాను రూపొందింస్తున్నట్లు టాక్. ఈ మూవీకి సంగీతం అనిరుధ్ అందిస్తున్నారు. 2027 సంక్రాంతికి విడుదల చేస్తామని ప్రకటన చేశారు.

## ఒత్తిడిని తీసుకోను..! - కృతి సనన్

గతేడాది ‘తేరే ఇష్క్ మే’ చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించింది బాలీవుడ్ నాయిక కృతి సనన్. వైవిధ్యమైన పాత్రలతో ప్రయాణిస్తున్న ఆమె.. ఈ కొత్త ఏడాదిలో తన 20వ చిత్రం ‘కాక్ టెయిల్ 2’తో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి.. బాక్సాఫీస్ ఒత్తిళ్ల గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. “నేను ఎంచుకునే ప్రతి సినిమా ఒకదానికొకటి భిన్నంగా ఉండాలని అనుకుంటా. నటించిన ప్రతీ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని ఆశించకూడదు. ఇలా సినిమాలు, బాక్సాఫీస్ లెక్కల విషయంలో ఆందోళన పడను. మనం చేయగలిగేది కష్టపడి, నిజాయతీగా పనిచేయడమే. మీరు ప్రతి చిత్రానికి వంద శాతం న్యాయం చేయాలి. అంతకు మించి మన చేతుల్లో ఏం లేదు. ఎందుకంటే బాక్సాఫీస్ వద్ద ఒక సినిమాను ప్రభావితం చేయడానికి ఎన్నో అంశాలు ఉంటాయి. కాబట్టి నేను ఆ ఒత్తిడిని తీసుకోకూడదనుకుంటున్నా. నా చిత్రనిర్మాతలకు కూడా ఆ ఒత్తిడిని ఇవ్వను. బదులుగా ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తాను’’ అని చెప్పుకొచ్చింది.

## దిల్ దియా ఫస్ట్ లుక్ చేసిన సందీప్ రెడ్డి వంగా!

కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు ‘దిల్ దియా’ అనే టైటిల్‌ను ఖరారు చేయగా, ‘ఏ నేక్డ్ ట్రూత్’ అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787